నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 16, డిసెంబర్ 2022 16 పేజీలు





2లో...

## పాఠశాల పనులను సకాలంలో పూర్తిచేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## సమస్యల పరిష్కారానికి..

# మోక్షమెప్పుడో?

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**

**సర్వీస్ క్రమబద్ధీకరణకు డిమాండ్**

నడిగూడెం, ప్రభాతవార్త

పేద విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను ప్రారంభించింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన ఆడపిల్లలకు నాణ్యమైన విద్యనందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలను ప్రారంభించారు. విద్యార్థులకు చక్కటి విద్యాభోదన చేయడంతో పాటు అన్ని సౌకర్యాలు అందేలా అధికారులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ విద్యార్థుల భవిష్యతే ముఖ్యంగా ముందుకు సాగుతున్నారు. పాఠశాలల అభివృద్ధికి పేద ఆడపిల్లల

**సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ విద్యార్థుల భవిష్యతే ముఖ్యంగా ముందుకు సాగుతున్నారు కస్తూర్భాగాంధీ పాఠశాలల ఉపాధ్యాయులు. పాఠశాలల అభివృద్ధికి పేద ఆడపిల్లల భవిష్యత్‌కు నిరంతరం శ్రమిస్తున్న ప్పటికీ తమ సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచు కోవడం లేదని కెజిబివి ఉపాధ్యా యులు, ఉపాధ్యాయ సం ఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**



2 లో..



2 లో..

## పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకంతో..

# రైతులకు లబ్ది

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త : రైతులకు అండగా నిలవాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి రూ. 6 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తుంది. మూడు విడతల్లో రూ. 2 వేల చొప్పున నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుంది. పంపిణీలో పారదర్శకత, అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసి పూర్తి చేసుకోవాలన్న నిబంధనను కచ్చితం చేసింది.**

**73 శాతం ఈ కేవైసి పూర్తి**

**మండలంలో 8391 మంది రైతులకు లబ్ది**

**ఈ కేవైసి పూర్తి చేసిన వారు 6159 మంది**

**పూర్తి చేని వారు 2232 మంది**

**ఈ నెల 20వ తేదీ వరకు గడువు**

మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసుకున్న వారు 73 శాతం మంది ఉన్నారు. ఇంకా 27 శాతం మంది చేసుకోవాల్సి ఉంది.

**మండలంలో 8391 మంది రైతులు....**

మండలంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధితో 8391 మంది రైతులు లబ్ది పొందుతున్నారు. పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి 10 విడతల్లో ఎలాంటి షరతులు లేకుండా ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. అక్కడక్కడా అక్రమాలు జరిగాయని పలు సంఘటనలు వెలుగులోకి రావడంతో ఈ పథకాన్ని పారదర్శకంగా, అనర్హులు,

# ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

- లక్ష్యంతో పని చేయాలి
- పోలీస్ రివార్డ్ మేళా నిర్వహించి ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డ్స్ అందించిన ఎస్పీ

సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయి పెండింగ్‌లో ఉన్న కేసులలో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొందించి న త్వ ర ఎ రి

ష్కారానికు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పోలీస్ అధికారులకు సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని నందు జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించి , గ్రేవ్ కేసులు, కేసులు, కాంటెస్టెడ్ కేసులపై రివ్యూ నిర్వహించారు. నమోదు

2లో...

## పెట్రోల్ బాటిల్‌తో తహశీల్దార్ కార్యాలయం ఎదుట

# రైతుల ఆందోళన

**పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం**

**డిండి, ప్రభాతవార్త :** తమ భూమిని ఇతరులకు అక్రమంగా తహశీల్దార్ రిజిస్ట్రేషన్ చేస్తున్నాడని ఆరోపిస్తూ పలువురు రైతులు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెట్రోల్ బాటిళ్లలో ఆందోళన చేయడం మండలకేంద్రంలో సంచలనం సృష్టించింది.మండలంలోని గోనకల్‌కు చెందిన కృష్ణారెడ్డి వారసులతోపాటు అదే గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి కూతురు నారాయణ మంజుల భాగ పంపిణీల్లో 77 సర్వేనెంబర్‌లో మొత్తం 9.24 ఎకరాలు, మంజుల పేరిట 4.26 ఎకరాల భూమి కలదు. అయితే కృష్ణారెడ్డి వారసులు అట్టి సర్వే నెంబర్లలో 1.15 ఎకరాల భూమి ధరణి రాక



2లో...

## దామరచర్ల పంచాయతీ కార్యదర్శిపై డిపివో గుట్టుగా విచారణ

దామరచర్ల డిసెంబర్ 15 ప్రభాతవార్త

మండలకేంద్రమైన దామరచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి గురువారం తనిఖీలు నిర్వహించడంతోపాటు పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపారు. ఆద్యంతం గోప్యత పాటిస్తూ జిల్లా, డివిజనల్, మండల పంచాయతీ అధికారులు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దామరచర్ల పంచాయతీ కార్యదర్శి అక్రమ లేఅవుట్లకు సహకరించాడని, ఎలాంటి అనుమతులు లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల భవన నిర్మాణాలకు సహకరించాడంటూ దీరావత్ శ్రీను నాయక్, మరికొందరు గతంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటి డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ నిమిత్తం దామరచర్ల పంచాయతీ కార్యాలయానికి రాగా

2లో...

## కస్తూర్బా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మోక్షమెప్పుడో?

(మొదటి పేజీ తరువాయి..)

భవిష్యత్‌కు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ తమ సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని పలువురు కెజిబివి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. చేపట్టిన ఆందోళనలకు పాలకులు స్పందించడం లేదని విమరి ్శస్తున్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా సమస్యల పరిష్కారానికి మాత్రం మోక్షం కలగడం లేదంటున్నారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయులుగా పనిచేస్తూ విలువైన సేవలను అందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 2004లో దేశవ్యాప్తంగా 4982 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 475 కెజిబివిలు నడుస్తున్నాయి. వీటిలో 208 కెజిబివిల్లో ఇంటర్ విద్యను సైతం భోదిస్తున్నారు. 1,05,350 మంది బాలికలు విద్యనభ్యసిస్తుండగా 5238 మంది ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఎన్నో పర్యాయాలు ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలను, మెస్ చార్జీలను పెంచకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కెజిబివిల స్పెషల్ ఆఫీసర్లకు నెలకు రూ. 32 వేలు, సిఆర్‌టిలకు నెలకు రూ. 26 వేలు, పిజిసిఆర్‌టిలకు నెలకు రూ. 29900, భోదనేతర సిబ్బందికి రూ. 9750, ఎఎన్‌ఎంలకు రూ. 14300, పిఇటిలకు రూ. 16 వేలు, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లకు రూ. 6 వేలు వేతనాలు చెల్లిస్తున్నారు. ఇతర టీచర్ల మాదిరిగా టిఎ, హెచ్ఆర్ఎ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించకపోవడంతో చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఉద్యోగ భద్రత, ఉన్న సెలవులు వినియోగించుకోవాలంటే పలు ఆంక్షలు విధించడం, కష్టపడి పనిచేస్తున్నా ప్రోత్సా హం లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. 20 సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాలు నవంబర్‌లో ఆందోళనలు కూడా చేపట్టాయి. నవంబర్ 15, 16 తేదీల్లో కెజిబివిల ముందు నిరసన ప్రదర్శనలు, 26న కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళన, డిసెంబర్ 3న హైద్రాబాద్ డైరెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. నేటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంజాబ్, మణిపూర్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించినట్లు తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి సర్వీస్ క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వీస్ నిబంధనలు, సెలవు నిబంధనలు రూపొందించి అమలు చేయాలంటున్నారు. ఉపాధ్యాయులకు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలని, మ్యేట్రిన్‌లను నియమించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రతి సబ్జెక్టుకు ఇద్దరు టీచర్లను నియమించాలని, రెన్యువల్ పద్ధతిని తొలగించి సీనియారిటీని రూపొందించి రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు. కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన కెజిబివిలో అదనపు సిబ్బందిని, తరగతి గదులను నిర్మించాలని, సరిపడా ఫర్నిచర్‌తో పాటు విద్యార్థులకు యూనిఫామ్ సరఫరా చేయాలంటున్నారు. ఒకేషనల్ కోర్సులు నిర్వహిస్తున్నందున అందుకు సంబంధించిన టీచర్లను నియమించాలని, ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్లకు మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ బాధ్యతల నుండి తొలగించాలని, అన్ని పాఠశాలల్లో సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలని పలువురు టీచర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. వారు చేసిన ఆందోళనలకు ప్రభుత్వం ఏ మేరకు స్పందిస్తుందో, సమస్యలు పరిష్కరిస్తుందో వేచి చూస్తున్నారు.

**అదనపు సిబ్బందిని నియమించాలి: సిహెచ్. భిక్షం, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**



అప్‌గ్రేడ్ చేసిన కెజిబివిలలో అదనపు సిబ్బందిని నియమించాలి. తరగతి గదుల కొరతను తీర్చాలి. పార్ట్‌టైమ్ ఉద్యోగులను ఫుల్‌టైమ్ ఉద్యోగులుగా గుర్తించాలి. ప్రతి పాఠశాలలో మ్యేట్రిన్‌లను నియమించాలి. కెజిబివి ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి. పాఠశాల నిర్వహణకు సరిపడా నిధులు కేటాయించాలి. కాంట్రాక్టు ఉపాధ్యాయుల సర్వీస్ క్రమబద్ధీకరించాలి.

## పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకంతో రైతులకు లబ్ది

(మొదటి పేజీ తరువాయి..)

తప్పుడు ఖాతాలతో లబ్ధి పొందుతున్న వారిని గుర్తించేందుకు కేంద్రం కొత్తగా ఈ కేవైసీని తెరపైకి తెచ్చారు. ఈ మేరకు నగదు సాయం పొ ందాలంటే ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయించుకోవాలని నిబంధన విధించారు.

**అవగాహన కల్పించడంతో...**

పథకంలోని లబ్దిదారులకు ఈ కేవైసీ అవగాహన కరువై చాలా మంది ముందుకు రాలేదు. దీంతో 11, 12 విడతలకు సంబంధించి సాయం పొందలేకపోయారు. ప్రస్తుతం 13వ విడత సాయానికి సదరు ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్రం అధికారులకు దిశానిర్దేశం చేసింది. అధికారులు సర్వే చేస్తూ అనుసంధానం చేయిస్తున్నారు. ఇప్పటి వరకు 6159 మంది ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. ఇంకా 2223 మంది రైతులు చేయించుకోవాల్సి ఉంది. ముందు నుండే జాగ్రత్త పడాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు అవకాశం ఇచ్చారని, ఈ కేవైసీ చేయని రైతులు గడువు లోపు పూర్తి చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. చివరి దినాల్లో వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తితే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి.

**సెల్‌ఫోన్ల ద్వారా కూడా సులభంగా....**

అధునాతన చరవాణులు, కంప్యూటర్లు అందుబాటులో ఉన్న వారు సంబంధిత వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే ఈ కేవైసీ అనే సింబల్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే ఆధార్ నెంబర్ అడుగుతుంది. నెంబర్ నమోదు చేయగానే దానికి అనుసంధానమై ఉన్న ఫోన్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ నొక్కితే చాలు ప్రక్రియ పూర్తి అవుతుంది. ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో గల ఏఈవో కార్యాలయం, ఇంటర్నెట్, మీ సేవ, ఈ సేవా కేంద్రాల్లోనూ నమోదు చేసుకోవచ్చు.

**క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం: పగిడిమర్రి గిరిబాబు, మండల వ్యవసాయాధికారి, చిట్యాల**



లబ్దిదారులందరూ ఈ కేవైసీని 20వ తేదీ వరకు పూర్తి చేసుకోవాలి. లేదంటే కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఇచ్చే నగదు ఖాతాలో జమ కాదు. ఇప్పటికే గ్రామాల వారీగా ఏఈవో, ఇతర వ్యవసాయశాఖ సిబ్బందితో సమగ్రంగా అవగాహన కల్పిస్తున్నాం. క్షేత్ర స్థాయిలో పర్యటించి అందుబాటులో లేని రైతులకు ఫోన్ ద్వారా సమాచారం అందజేసి అనుసంధానం చేయించుకోవాలని చెబుతున్నాం.

## ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

అయిన కేసులలో శిక్షల శాతంను పెంచేందుకు తీసుకోవాల్సి న చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ కేసులను పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి మరియు పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి, పెండింగ్ ఉన్న సీసీ త్వరగా తీసుకోవాలని సూచించారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి, కేసుల్లో శిక్షల శాతం పెంచాలని అన్నారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి, రౌడీలు, కేడీలు, సస్పెక్ట్ ల యొక్క కదలికలపై నిరంతరం నిఘాపెట్టాలి, ప్రతి కేసులో ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. టార్గెట్ పెట్టుకొని పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలన్నారు. దింగతనాల కేసుల్లో ప్రతిరోజు కేసు చేదన గురించి అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. ఈ పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ద్రుష్టి సారించాలి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ లో డాటా ఎంట్రీ ప్రతిరోజూ మానిటర్ చేయాలని సంబంధిత ఎస్ఐలకు సూచించారు. సీసీ కెమెరాలను ప్రతిరోజూ మానిటర్ చేయాలని పని చెయ్యని సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలని సూచించారు. వర్టికల్ వారిగా ఎంట్రీ చేసిన డాటాను నోడల్ అధికారులు ప్రతిరోజు తనిఖీ చేసుకోవాలని క్వాలిటీ డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. మరియు విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో మరియు ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పోలీస్ ఫంక్షనల్ వర్టికల్ పాన్ విభాగాలను సమర్థవంతంగా నిర్వర్తించి ఉత్తమ సేవలను అందించాలి అన్నారు, డయల్ 100 కాల్స్ పై వేగంగా స్పందించి సంఘటన స్థలాలకు చేరుకుని బాధితులకు బరోసా కల్పించాలి అని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని అన్నారు.

## పాఠశాల పనులను సకాలంలో పూర్తిచేయాలి

**భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**

మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాలల పనులను వచ్చే ఫిబ్రవరీ 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో మండల విద్యాశాఖ ప్రధానోపాధ్యాయులు, సెక్టోరియల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులతో మనఊరు మనబడి కింద మొదటి విడతలో చేపట్టిన 251 పాఠశాలల మరమ్మత్తుల మౌళిక సదుపాయాల పనులపై ఆమె సమీక్షిస్తూ వచ్చే ఫిబ్రవరి 15లోగా పూర్తిచేయాలని సూచించారు. మోడల్ పాఠశాలగా గుర్తించి 34 పాఠశాలలకు సంబందించి 13 పాఠశాలల్లో పనులు పూర్తి కాబడినాయని మిగతా 21 పాఠశాలల్లో నడుస్తున్న పనులను ఈ నెల చివరిలోగా పూర్తిచేసుకోని సిద్దంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న చిన్న పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. శిధిలావస్తలో ఉన్న తరగతి గదులను, కట్టడాలను తొలగించాలని, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని పాఠశాలలో చక్కటి వాతావరణం ఉండేలా ఆహ్లాదకరంగా ఉంచాలని, పంచాయతీరాజ్ ఇంజనీర్ల సహకారంతో పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బాటిల్‌తో తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

మునుపు 2017-18లో అప్పటి వీఆర్‌ఏలచే నారాయణ మంజుల అనే రైతు సొంత 3.11 ఎకరాల భూమితోపాటు అదనంగా కృష్ణారెడ్డి వారసులకు చెందిన 1.15 ఎకరాల భూమి అప్పటి వీఆర్ఏ తో పాస్ బుక్ లో ఎక్కడంతో మొత్తం ఆమె పేరు మీద 4.26 ఎకరాల భూమి అయింది.దీనికి అక్టోబర్ 15వతేదీన జనగామ సురేందర్‌రెడ్డి అనే వ్యక్తికి నారాయణ మంజుల 2.28 ఎకరాల భూమిని విక్రయించగా మిగతా భూమి 1.38 ఎకరాల భూమి మంజుల పేరుమీద కలదు.

అంతకుముందు అక్టోబర్ 1వతేదీన కృష్ణారెడ్డి వారసులు డిండి మండల తహశీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు ద్వారా 77 సర్వే నెంబర్లు ఉన్న మొత్తం భూమిని వెలికి తీయించి వారికి చెందాల్సిన భూమి 1.15 ఎకరాలు ధరణి ఆన్లైన్‌లో నారాయణ మంజుల పేరిట ఉందని, దానిని ఎవరికి విక్రయించడం గానీ, బదిలీ చేయకుండా ఉండటం కానీ జరుగకుండా చూడాలని కోరుతూ మండల తహశీల్దార్‌కు దరఖాస్తు చేశారు. అయితే అక్టోబర్ 15వ తేదీన నారాయణ మంజుల తహశీల్దార్ కార్యాలయంలో స్లాట్ బుక్ చేసి జనగామ సురేందర్‌రెడ్డికి రిజిస్ట్రేషన్ చేశారని కృష్ణారెడ్డి కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము తహశీల్దార్‌కు ఈ భూమిపై ఫిర్యాదు చేసినప్పటికీ మంజుల, తహశీల్దార్ కలిసి తమకు అన్యాయం చేశారని ఆరోపిస్తూ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడుతామని పెట్రోల్ బాటిళ్లతో ఆందోళనకు దిగారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని వారించి మాట్లాడుకోవాల్సిందిగా సూచించారు.

తహశీల్దార్ వివరణ : దీనిపై మండల తహశీల్దార్ ప్రశాంత్ వివరణ ఇస్తూ న్యాయపరంగా నారయణ మంజుల పేరిట మొత్తం 4.26ఎకరాల భూమి పట్టా ఉండటంతో 2.28ఎకరాల భూమిని మరో రైతుకు విక్రయించడంతో రిజిస్ట్రేషన్ చేశామన్నారు. మిగతా 1.38 ఎకరాల భూమి కృష్ణారెడ్డి వారసులు కాస్తుపై ఉన్నారని, రికార్డులు తెప్పించుకొని అట్టి రైతులకు చేసేందుకు తాను సిద్ధంగానే ఉన్నానని, అయినప్పటికీ పెట్రోల్ బాటిళ్లతో రైతులు తనను భయభ్రాంతులకు గురిచేయడం తనను ఎంతో ఆందోళనకు గురిచేసిందని వాపోయారు.

## దామరచర్ల పంచాయతీ కార్యదర్శిపై డిపివో గుట్టుగా విచారణ

ఫిర్యాదుదారుతోపాటు విచారణ కవరేజి చేయడాని కి కొందరు మీడియా ప్రతినిధులు పంచాయతీ కార్యాలయానికి చేరుకోవడంతో కార్యదర్శికి అభయమిచ్చిన కొందరునాయకుల ప్రోద్భలంతో ఫిర్యాదుదారు, మీడియా ప్రతినిధులపై కొందరు మూకుమ్మడిగా దాడి చేసి చితకబాదిన స ంఘటన జరిగినట్లు సమాచారం. ఆపైన అదే నాయకులు మీడియాప్రతినిధులను బ్రతిమిలాడి కేసు పెట్టకుండా బు జ్జగించినట్లు సమాచారం. దీంతో ఫిర్యాదుదారు హైకోర్టును ఆశ్రయించడంతో ఈ విషయంపై నివేదిక సమ ర్పించా లంటూ జిల్లా అధికారులను మొట్టికాయలు వేయడంతో తిరిగి నూతనంగా బాధ్యతలు చేపట్టిన డివిజనల్ పంచా యితీ అధికారి సమక్షంలో తప్పనిసరి పరిస్థితులలో జిల్లా పంచాయతీఅధికారి విచారణ చేపట్టినట్లు సమాచారం. రికార్డులను పరిశీలించి రెండు రోజుల్లో పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలంటూ డిఎల్‌పివోను ఆదేశించినట్లు సమాచారం. ఇదే విషయమై మండల పంచాయతీ అధికారి మోసిన్ అలీని వివరణ కోరగా విచారణ జరిపిన మాటవాస్తవమే అని మీడియాకు సమాచారం ఇవ్వవలసిన అవసరం లేదంటూ పేర్కొనడం గమనార్హం. గుట్టు చప్పుడు కాకుండా జరిగిన ఈ విచారణతో అక్రమాలు వెలుగులోకి వస్తాయా..?.. లేదో అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తు_న్నా రు.

## ఆర్‌డివోకు వినతిపత్రం

**...... కాంగ్రెస్ శ్రేణులు**

*చండూరు,15డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేయవద్దని గురువారం కాంగ్రెస్ నాయకులు ఆర్‌డివోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు మన బడి అనే నినాదంతో మన పాఠశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. భవిష్యత్‌లో ఈ మార్కెట్‌వల్ల విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

**..... ఎమ్మెల్యే చిరుమర్తి**

*కేతేపల్లి,15డిసెంబర్,ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన డి.శ్రీకాంత్ అనారోగ్యంతో బాదపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్త మంజూరు అయిన 2లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పాఠశాల ఆవరణలో సమీకృత మార్కెట్ ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

**...... ఏఐఎస్ఎఫ్**

*చండూరు,15డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని హైస్కూల్ ఆవరణలో సమీకృత మార్కెట్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండూరు జెడ్‌పిహెచ్‌ఎస్‌లో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయడంవల్ల విద్యార్థులకు ఆటస్థలం లేక ఇబ్బందులు పడతారనిఅన్నారు. ఇప్పటికే ప్రైమరీ స్కూల్ పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ మార్కెట్ ఏర్పాటుతో విద్యార్థులకు వ్యాయామ ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. తక్షణమే ఈ సమీకృత మార్కెట్ ఏర్పాటు ఉపసంహరించుకోవాలని ,లేనిఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆంధోళన నిర్వహిస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్,మండల కార్యదర్శులు కురుపాటి పరమేష్,గడ్డం నవీన్, నాయకులు హరికృష్ణ, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

*చండూరు,15డిసెంబర్,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో సమీకృత మార్కెట్ ఏర్పాటును నిరసిస్తూ స్థానిక మెయిన్ సెంటర్‌లో గురువారం విద్యార్థులతో రాస్తారోకో నిర్వ హించారు. కార్యక్రమంలో బిజెవైఎం కన్వీనర్ భూతరాజు శ్రీహరిజిల్లా వైస్‌ప్రెసిడెంట్ పి.గణేష్, పట్టణ అధ్యక్షుడు శంకర్, నాయకులు దోటి శివ, సాయి కుమార్,మండల నాయకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## డాటాఎంట్రీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

*నల్లగొండ కల్టెరేట్,15డిసెంబర్,ప్రభాతవార్త:*

ప్రభుత్వం అనుమతించిన కంటివెలుగు ప్రోగ్రాం ఫేజ్2 నందు డాటా ఎంట్రీ పోస్టులకు 5 నెలల కొరకు ఔట్‌సోర్సింగ్ పద్దతిలో భర్తీ చేయుటుకు ఈ నెల 17న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అభ్యర్థులనుండి ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ, కంప్యూటర్ డిప్లొమా అర్హతగల వారు ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో ఈ నెల 17న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరుకావాలని వారు ఈ ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడు సుమన్‌ను పరామర్శించిన పిసిసి మెంబర్ వేణుధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి,15డిసెంబర్,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండలంలోని దొనియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఐతపాక సుమన్ యాక్సిడెంట్‌లో కాలుఫ్రాక్చర్ అయి చికిత్సఅనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసు కున్న పిసిసి మెంబర్,పిఏసిఎస్ చైర మ్‌న్ డాక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి సుమన్‌ను పరామర్శించారు. ఆరోగ్య విష యాలు అడిగితెలుసుకున్నారు. ఖర్చుల నిమిత్తం 5వేలరూపాయలు అందిజేసి, అధైర్యపడవద్దని, మేమున్నామని భరోసాఇచ్చారు. వారి వెంట చింతా కుంట్ల సర్పంచ్ పంది రుద్రమశ్రీను,చిన్న అడిశర్లపల్లి సర్పంచ్ గడ్డం శ్రీరాములు, శేవ్వ మదర్, ఎదుల్ల ఎల్లయ్య, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ తదితరులు ఉన్నారు.

## 32వ పెన్షనర్స్ ఆవిర్భావ దినోత్సవం

*నకిరేకల్,15డిసెంబర్,ప్రభాతవార్త:*

నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్‌లోగల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన ఆవరణలో ఈ నెల 17 శనివారం ఉదయం 10:30కు 32వ పెన్షనర్స్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించబడుతుందని ఆ సంఘం అధ్యక్షుడు పసల మరియాదాసు, కార్యదర్శి కందుల సోమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌టివో శాఖ నకిరేకల్ పరిధిలోని సర్వీస్ పెన్షనర్స్ కుటుంసభ్యులతో హాజరుకావాలని, 70సంవత్సరాలు నిండిన పెన్షనర్స్‌ను సన్మానించనున్నట్లు వారు ఈ ప్రకటనలో తెలిపారు.

## 18న అయ్యప్పస్వామి పడిపూజ

*చండూరు,15,డిసెంబర్,ప్రభాత వార్త:*

చండూరు మున్సిపాలిటీలో గల గాంధీజి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈ నెల 18 ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజా మహోత్సవం నిర్వహించ నున్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు ఒక ప్రక టనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజి ఎమ్మెల్యే కోమట రెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు, స్వాములు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

*కట్టంగూర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మండలకేంద్రంలో ఈ నెల 19,20 న జరుగనున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 19వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు పిలుపు నిచ్చారు. గురువారం కట్టంగూర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూందన్నారు, కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఉపాధి హమి పథకాన్ని 200 రోజులకు పెంచాలని,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని పనిముట్లు,మెడికల్ కిట్లు సరఫరా చేయాలని ఆయన ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీయస్ మండల కార్యదర్శి చిలుముల రామస్వామి,కల్లు గీత కార్మిక సంఘం కార్యదర్శి దండేంపల్లి శ్రీను,వ్యకాస మండల అధ్యక్షులు ఇటుకల సురేందర్, కార్యదర్శి గుడుగుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంకు చెందిన కొండ స్వామి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి మృతుని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరమార్శించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తక్షణ సహాయం కింద సమకూర్చిన రూ.5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు బొడ్డుపల్లి గాలయ్య, టిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు భిక్షం, సత్తయ్య, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి భిక్షం, నరసి ంహా తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*కేతేపల్లి క్రైం,15డిసెంబర్,ప్రభాతవార్త:*



కేతేపల్లి గ్రామం జాతీయ రహదారిపై ఈ నెల 7న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందాడు. దీనికి సంబందించి కేతేపల్లి ఎస్ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కేతేపల్లి గ్రామం 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఈ నెల 7వ తేదీన సుమారు35నుండి 40 సంవత్సరాల వయసుకలిగిన గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుప్రమాదానికి గరికాగా నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. కాగా ఆ వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడని, వ్యక్తి వివరాలు తెలిసినవారు కేతేపల్లి పోలీస్‌స్టేషన్‌లోగాని, సెల్‌నెంబర్ 9440795637 కి కాల్ చేసి వివరాలు తెలపాలని ఎస్ఐ అన్నారు.

## విద్యార్థులకు టైలు,బెల్ట్‌ల పంపిణీ

*కట్టంగూర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు మండలకేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుడిపాటి శివప్రసాద్-పద్మ దంపతులు ఉచితంగా టైలు, బెల్ట్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కడమంచి హుస్సేన్, ఉపాధ్యాయులు సిహెచ్ నరేష్, ఎం.నాగేశ్వరరావు, సిబ్బంది నాగమణి తదితరులు పాల్గొన్నారు.


**RAKESH B.Ed COLLEGE**

**BHAGATHSINGH NAGAR, SURYAPET**

**CELL: 9014436462, 9948304363, 9542435225**

**SPOT ADMISSIONS FOR B.Ed – 2022-2023**

The Following Candidates are not reported till today 16-12-2022 5 P.M. If they are not reported on before 07-12-2022. Their admissions will be treated as cancelled and allotted to Spot Admissions on 21-12-2022.

| S.No. | H.T.No. | Rank | Name's | Category | Gender | Method |
|---|---|---|---|---|---|---|
| 1 | 2225901253 | 20574 | GUGULOTH NEERAJA | ST | Female | Physical Science |
| 2 | 2225901330 | 15465 | AZMEERA TEJASRI | ST | Female | Biological Science |

(09) Seats are Vacant which were not filled by Ed-CET- 2022 Convener.

Note: B.Ed Management Seats are Available.

Sd/- Principal

# కూలీ బంధు- కూలీ బీమా పథకాన్ని వర్తింప చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులకు కూలీ బంధు, కూలీ భీమా పథకాన్ని వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రైతు బీమా అమలు చేయడాన్ని హర్షిస్తున్నామని, రైతు బాగుంటే దేశం సుభిక్షంగా ఉంటుందని, వ్యవసాయంలో రైతుకు చేదోడు వాదోడుగా ఉన్న వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం ఉండక పోవడం విచారకరమని అన్నారు. అందు వల్ల పాలకులు పెద్ద మనసుతో ఆలోచన చేసి మేధావులతో చర్చించి వ్యవసాయకూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. అర్హులైన వారికి ఇల్లు, ఇళ్ల స్థలాలు అందించాలని, 50 సంవత్సరాల వ్యవసాయ కార్మికులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, నెలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, కొప్పోజు సూర్య నారాయణ, చిలక రాజు శ్రీను, జడ వెంకన్న, జడ శ్రీనివాస్, గుండు వెంకటేశ్వర్లు, గోపన బోయిన వెంకటేశ్వర్లు, అమరారపు పున్నయ్య, జక్కుల రమేష్, ఉష పాల్గొన్నారు.

# భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వేడుకలు

**తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త**



భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వేడుకలను తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లెంల యాదగిరి, మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్యలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎంపి భీమిరెడ్డి నర్సింహారెడ్డి పేదల పక్షాన పోరాడిన మహావీరుడని కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భీమిరెడ్డి తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా గ్రామాలలో దొరలు, దేశ్‌ముఖ్‌ల బానిసత్వానికి వ్యతిరేకంగా మిలిటెంట్ ఉద్యమాలు నడిపారని, శ్రీరాంసాగర్ రెండవదశ కొరకు అలుపెరగని పోరాటాలు చేసి పాలకుల మెడలు వంచి కాలువ సాధించారని ఇపుడు వస్తున్న నీళ్లు బిఎన్.పోరాటాల వల్లనే అనివారు చెప్పారు. ఎస్ఆర్ఎస్పీ కాలువకు భీమిరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. బొమ్మగాని ధర్మభిక్షం, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, బద్దికాల ఓంకార్ లాంటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలయోధుల చరిత్ర పాఠ్యపుస్తకాలలో ముద్రించి భావితరాలకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి సోమిరెడ్డి, మండల నాయకులు ఎండి.ఇక్బాల్, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ శ్రీకాంత్, అశోక్, వెంకన్న, రాజాలు, నారాయణ, ఉప్పలయ్య, సిపిఎం మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, పోతరాజు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కావేరి వైద్య చికిత్సకు చేయూత

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి, తమ్ముడిని కోల్పోయి తీవ్ర గాయాలపాలైన కావేరి ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతుండగా తల్లి కళ్యాణి, కూతురు చికిత్సకోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న పాత నేరేడుచర్ల గ్రామస్థులు పోరెడ్డి బుచ్చిరెడ్డి, యడవెల్లి నర్సిరెడ్డి,తాళ్ల వెంకన్న, కొణతం నాగిరెడ్డి, ఎడవెల్లి సైదిరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డిలు సేకరించిన రూ.56 వేలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆర్.శౌరి, ఎల్‌బి.నగర్ ఉపాధ్యాయుడు సిహెచ్.కృష్ణయ్య, గడ్డిపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.సువర్ణ, 1992 సంవత్సరంలో నాగార్జునసాగర్‌లో బిఈడి విద్యనభ్యసించిన వారి సహాయంతో రూ.40వేల ఆర్థిక సహాయాన్ని గురువారం కావేరి తల్లి కళ్యాణికి అందజేశారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి

**నేరేడుచర్లరూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ పత్రికలలో టివి, మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏపియుడబ్ల్యూజె జాతీయ కారవ్యవర్గ సభ్యుడు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు టిఎన్.స్వామి, అలకాసైదిరెడ్డి, మానుకొండ రామిరెడ్డి కోరుతున్నారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చేసిన ప్రకటనలు ప్రకటనలకే పరిమితమైందన్నారు. రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెటిఆర్ జోక్యం చేసుకొని మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమిని జర్నలిస్టులకు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని జర్నలిస్టులు కెటిఆర్‌ను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, కృష్ణయ్య, యుగంధర్, ఈగా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 15 ప్రభాతవార్త**



పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతిని స్థానిక కన్యకాపరమేశ్వరి భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఒరుగంటి నర్సింహారావు, సెక్రటరీ పొలిశెట్టి లక్ష్మినర్సింహారావు, 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి మట్టయ్య, ఏలూరి రాంబాబు, గుండా శ్రీనివాస్, మాశెట్టి గణేష్, గుండా సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వ్యకాస జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**మునుగోడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

ఈ నెల 19, 20 తేదీలలో కట్టంగూరు మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 19వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోకి యంత్రాలు రావడంతో కూలీల పని దినాలు తగ్గిపోయి ఉపాధి హామీ కీలకంగా మారిందన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజు కూలీ రూ. 600, సంవత్సరానికి 200 రోజుల పనిదినాలు ఈ చట్టం ద్వారా కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్, మహేష్, హనుమయ్య, రమేష్, యాదయ్య, నరసింహ, లక్ష్మమ్మ, పెంటయ్య, రామకృష్ణ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మట్టంపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రం లోని శ్రీరాజ్యలక్ష్మి చెంచు లక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మటపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణ చార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బూరుగడ్డ ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 15 ప్రభాతవార్త**

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసిఉన్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి (గోదామాత) దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు 16.12.2022 శుక్రవారం సాయంత్రం 7గంటల నుండి 14.1.2023 వరకు ధనుర్మాస ఉత్సవాలు జరగనున్నాయి.1.12.23న ఆంగ్లనామ నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజలు, 2.1.23 వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారదర్శనం, తదుపరి బూరుగడ్డ మాచారం గ్రామంలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం, 11.1.23 బుధవారం కూడారై ఉత్సవాలు, 14.1.23 శనివారం శ్రీగోదాదేవివేణుగోపాలస్వామి వారి కళ్యాణం (భోగిపండుగ) అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వేణుగోపాలస్వామివారి అనుగ్రహం పొందగలరని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణరావు, ఆలయ అర్చకులు, దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు.

# డిఎంఅండ్‌హెచ్‌వో తండ్రి వర్ధంతి

**తిరుమలగిరి డిసెంబర్ 15 ప్రభాతవార్త**



సూర్యాపేట డిఎంఅండ్‌హెచ్‌వో కోటాచలం తండ్రి భద్రాద్రి వర్ధంతిని తిరుమలగిరి మండలకేంద్రంలోని తన నివాసంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామచంద్రంగౌడ్, కోశాధికారి సురేష్‌కుమార్, సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, కొమ్మినేని సతీష్‌కుమార్, కాకి వెంకటరెడ్డి, సందీప్ మెహతా, ముస్తఫా, తదితరులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఇరువురు ఎంపిక

**చింతలపాలెం డిసెంబర్ 15 ప్రభాతవార్త**





మండల కేంద్రానికి చెందిన జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులైన ఆకుల నవీన్‌కుమార్, పరిమి నాగజ్యోతి తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 32వ సబ్‌జూనియర్ ఎంపికలకు సూర్యాపేట జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రామచంద్రగౌడ్, కార్యదర్శి నామానర్సింహారావులు ప్రకటనలో తెలిపినట్లు జిల్లా కబడ్డీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మోర్తాల నాగిరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16, 17, 18, 19 తేదీలలో మంచిర్యాల జిల్లాలో కబడ్డీ పోటీలు జరగనున్నాయన్నారు. ఎంపికైన ఇరువురికి జై హనుమాన్ స్పోర్ట్స్‌క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు అభినందించారు.

# అనుమానాస్పదంగా పసి పాప మృతి

## -తాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు-వివాయేతర సంబంధమే కారణమని అభియోగం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అక్రమ సంబంధం కారణంగానే తన మనవరాలు మృతి చెందిందని, దుర్మార్గానికి పాల్పడిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఒక తాత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళ్లగా చిట్యాల మండలం ఎలికట్టె గ్రామానికి చెందిన ఉయ్యాల యాదయ్య 2021లో కరోనా కారణంగా తన కుమారుడు ఉయ్యాల వెంకన్నను కోల్పోయారు. కాగా తన కుమారుడు వెంకన్నకు రమ్యతో వివాహమై ఇద్దరు పిల్లలు ఒక అమ్మాయి ప్రియాంశిక (2), ఒక అబ్బాయి శివరాం (4) లు జన్మించారు. అయితే భర్త మృతి అనంతరం తన



కోడలు ఉయ్యాల రమ్య ఒక సంవత్సర కాలం నుండి ఎలికట్టె గ్రామానికి చెందిన పెరిక వెంకన్నతో అక్రమ సంబంధం పెట్టుకుని గత నాలుగు నెలలుగా నార్కట్‌పల్లిలో సహజీవనం చేస్తుంది. కాగా బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తన కుమార్తె ప్రియాంశికకు ఫిట్స్ వచ్చాయని చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి పెరిక వెంకన్నతో కలిసి వెళ్ళగా చికిత్స పొందుతూ ప్రియాంశిక మృతి చెందిందని తెలిపినట్లు సమాచారం. కానీ పాప మృతదేహాన్ని పరిశీలించగా చెంపతలకు గదుమల క్రింద కమిలిన గాయాలు కనబదుతున్నాయని తన మనుమరాలి మృతికి తన కోడలు ఉయ్యాల రమ్య. తను అక్రమసంబంధం పెట్టుకున్న పెరిక వెంకన్నలే చంపారని తనకు అనుమానం ఉందని యాదయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్సై బి.రామకృష్ణ తెలిపారు.

## నియోజకవర్గంలో ఎర్రజెండాకు పూర్వ వైభవం తేవాలి

మునుగోడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త

అంకితభావం, త్యాగాలతో ప్రజా సమస్యలపై పోరాటాలు సాగిస్తూ సిపిఐకు నియోజకవర్గంలో పూర్వ వైభవం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సిపిఐ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను బిజెపి ప్రోత్సహిస్తుందన్నారు. దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న మోదీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని కోరారు. బిజెపి దేశంలో ప్రజాస్వామిక పద్ధతుల్లో ఎన్నికైన అనేక రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోస్తూ దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. తెలంగాణ సమాజం బిజెపి కుటిల యత్నాలను తిప్పికొడుతుందని హెచ్చరించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అమిత్‌షా వేసిన అనేక ఎత్తుగడలను మునుగోడు ప్రజానీకం తిప్పికొట్టారన్నారు. మునుగోడు ప్రజల తీర్పు బిజెపి ఓటమికి నాంది పలికిందన్నారు. ఈ నెల 26న సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. సురిగి చలపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రైతు



సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం, వ్యకాస జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చాపల శ్రీను, లింగయ్య, లాలు, మండల పాండు, బండమీది యాదయ్య, వనం వెంకన్న, దుబ్బ వెంకన్న, రమేష్, ఈదులకంటి కైలాస్, కాగితం వెంకన్న, బీరప్ప, మాదగోని సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే రోడ్ల వెడల్పు మాత్రమే కాదు: దుబ్బాక ఎమ్మెల్యే

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త

లిక్కర్ స్కాం విషయంలో ఎమ్మెల్సీ కవితకు స్వంత పార్టీ నాయకులే మద్దతు తెలపడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏడవ రోజు నిర్వహించిన ప్రజా గోస - బిజెపి భరోసా బైక్ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా పోటీ చేసి గెలిచే సత్తా తనకు ఉందని, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్ సిరిసిల్ల తప్ప ఎక్కడ పోటీ చేసినా, తండ్రి కెసిఆర్ ఫోటో లేకుండా పోటీ చేసి గెలవాలని ఆయన సవాలు విసిరారు. పాతబస్తీ హనుమాన్ ద ేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని అన్ని వీధుల్లో ఘనంగా నిర్వహించారు. రఘునందన్‌రావు మాట్లాడుతూ నల్లగొండలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేను గెలిపిస్తే నల్లగొండ పట్టణాన్ని దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి



మాయమాటలు చెప్పి నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎక్కడా నయా పైసా అభివృద్ధి జరగలేదని. ఎలక్షన్లు సమీపిస్తున్నాయని మళ్లీ ఒకసారి తన మాయమాటలతో నియోజకవర్గ ప్రజలను మోసం చేయడానికి అవకాశం కోసం రోడ్ల వెడల్పు పేరుతో అనేక మంది వ్యాపారస్తులను రోడ్డున పడేసి అదే అభివృద్ధి అని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. నల్లగొండ అభివృద్ధి అంటే రోడ్ల వెడల్పు, ప్రధాన కూడలిలో బొమ్మలు పెట్టడంతోనే అభివృద్ధి సాగదని విమర్శించారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. హుజూరాబాద్ ఎలక్షన్‌లో దళితులకు దళిత బంధు ఇవ్వలేదన్నారు. పట్టణం, గ్రామాల్లో ప్రధాని మోదీ ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్‌రూమ్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. గజ్వేల్, సిరిసిల్లలో నిర్మించిన విధంగా నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, గోలి మధుసూదన్‌రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, గార్లపాటి జితేందర్‌కుమార్, పోతేపాక సాంబయ్య, దాయం భూపాల్‌రెడ్డి, చింత ముత్యాలరావు, పాలకూరి రవిగౌడ్, అయితరాజు సిద్దు, పచ్చవ వంశీ, బొబ్బిల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన శాసన మండలి చైర్మన్

నల్లగొండ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త



దేశ రాజధాని న్యూ ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తెలంగాణ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## కొండేటికి సన్మానం

నల్లగొండ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త



టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగాఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియో జక వర్గ ఇంచార్జి కొండేటి మల్లయ్యను గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. మల్లయ్య కాంగ్రెస్ పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. పార్టీ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ సమ న్యాయం పాటించి అన్ని వర్గాలకు న్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి వెంకటరెడ్డి, గండమల్ల కోటి, కొండల్ పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి



మర్రిగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్‌లు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మార్నేని నిర్మలలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దామెర భీమనపల్లి, కమ్మగూడ గ్రామపంచాయితీ కార్యాలయాల్లో అంగన్‌వాడీల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించి వారిని కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాలను అరికట్టి, బాల కార్మికులను గుర్తించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాలల హక్కులు, బాలల రక్షణ చట్టాలు, వాటి అమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యశోద, ఐసిపిఎస్ సభ్యులు రాము, పంచాయితీ కార్యదర్శులు, ఎఎన్ఎం త్రివేణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసిన గంటా కృష్ణసాగర్

మర్రిగూడ, డిసెంబర్ 15 ప్రభాతవార్త



న్యూ ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో మండలంలోని కొట్టాల మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గంటా కృష్ణసాగర్ పాల్గొని అనంతరం సీఎం కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో పాటు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న కెసిఆర్ దేశంలో కూడా అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

కనగల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ఈ నెల 19, 20 తేదీలలో కట్టంగూరు మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను, అదే విధంగా 29, 30, 31 తేదీలలో ఖమ్మం జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు దండెంపల్లి సరోజ పిలుపునిచ్చారు. గురువారం జరిగిన మండల మహాసభలో ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు. పేదలకు పట్టెడన్నం పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కందుల సైదులు, కార్యదర్శి కట్ట యాదగిరి, ఉపాధ్యక్షులు చిత్రం మల్లయ్య, సహాయ కార్యదర్శి మామిడాల పద్మ, కోశాధికారి పాల్వాయి శివలీలతో పాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## పండ్ల పంపిణీ

కనగల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త

జనయిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గీత విద్యాలయం ప్రిన్సిపాల్ పోలోజు నర్సింహచారిపుట్టినరోజు సందర్భంగా చండూరులోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గురువారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కంబాల శివలీల మాట్లాడుతూ సమాజంలో ప్రజలందరూ తమ ముఖ్యమైన రోజుల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని, అణగారిన వర్గాలకు చేయూత ఇవ్వడానికి అందరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ మధు, డాక్టర్ రియాజ్, ఫయాజ్, శంకర్, నర్సులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

శాలిగౌరారం, డిసెంబర్ 15 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అన్నారు. గురువారం వల్లాల ప్రాథమిక పాఠశాలకు గురువారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి రూ. 20 వేల విలువ గల మైక్‌సెట్‌ను, నకిరేకల్ నవ్య క్లబ్ వారు విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రమణమ్మ, నవ్య క్లబ్ ప్రెసిడెంట్ బొల్లం శోభారాణి, వనిత క్లబ్ ప్రెసిడెంట్ శ్వేత, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కృష్ణమూర్తి, రామ్మోహన్‌రావు, శంభు లింగారెడ్డి, రేపాల సతీష్, ఉపాధ్యాయులు శోభ, శ్రీనివాస్, శ్రీధర్, సబిత, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి



*భువనగిరి టౌన్, ప్రభాతవార్త :*
బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురవుతున్న తిమ్మాపురం రైతులకు మరియు గ్రామస్తులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం రైతులు, ప్రజలు చేస్తున్న దీక్షలపై ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి సిపిఎం బృందం వినతిపత్రం అందజేశారు. బస్వాపురం ప్రాజెక్టులో 1760 ఎకరాల వ్యవసాయ సాగు భూమి 800పైగా ఇండ్లు మొత్తం ముంపుకు గురవుతున్నవి, ఇందులో కొంత భూమికి, ఇండ్లకు గతంలో నష్టపరిహారం ఇచ్చినా ఇంకా సగానికిపైగా వ్యవసాయ భూమికి,ఇండ్లకు నష్టపరిహారం రాక రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ముంపుకు గురవుతున్న ఇంటి కోసం ప్రత్యామ్నాయ ఇంటి స్థలం కేటాయించకపోవడంతో ప్రజలు ఆవేధన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం దీనిపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, గత 15 రోజులుగా గ్రామస్తులు బస్వాపురం ప్రాజెక్టుపైన దీక్షలు చేస్తుంటే కనీసం ప్రభుత్వం అధికారులు వారి ఆవేధనలు వినడం కోసం సందర్శించడంలేదని అన్నారు. వెంటనే 1080 కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఎంత ఖర్చువుతుందో నగదు డబ్బులు ఇవ్వాలని, పాత అవార్డును తొలగించి నూతన అవార్డును ప్రకటించాలని, పట్టా భూములతో పాటు ప్రభుత్వ భూములలో కబ్జాలో ఉన్నవారందరికీ ఒకేసారి డబ్బులు చెల్లించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఇవ్వాలని మరియు ఒంటరి మహిళతో పాటు జీవన ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు ఊరి నుండి వలసలు పోయిన కుటుంబాలకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, జిల్లా కమిటి సభ్యులు జల్లె పెంటయ్య, గడ్డం వెంకటేష్ ఉన్నారు.

## మైనింగ్ శాఖలో జరుగుతున్న అక్రమాలు నియంత్రించాలి

*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*
మైనింగ్ శాఖలో జరుగుతున్న అక్రమాలను నియంత్రించాలని జెడ్పివైస్ చైర్మన్ దనావత్ బిక్కూ నాయక్ పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ స్థాయి సంఘ సమావేశం జెడ్పి కార్యాలయంలో నిర్వహించగా స్థాయి సంఘం చైర్మన్ హోదాలో పాల్గొని మాట్లాడుతూ ఇసుక, గ్రానెట్, కంకర తవ్వకాలను అధికారులు ఇచ్చిన అనుమతులకు అదనంగా, విరుద్ధంగా తవ్వకాలు చేస్తున్నారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిల వీటిని పరిశీలించి నివారణ చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని సూచించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో గత కొన్ని నెలలుగా ఈ అక్రమ తంతు కొనసాగుతుందని, అడ్డగూడూర్, చిర్రగూడూర్ మండలంలోని బిక్కేరు వాగులో



అనేక తవ్వకాలు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నా, ఇసుకను అక్రమంగా హైదరాబాద్‌కు తరలిస్తున్నారన్నారు. కూరగాయలు, ఫామ్ ఆయిల్ సాగును పెంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులకు రైతుభీమా పథకానికి అర్హులకు అందేలా చూడాలని, సీజన్‌లో రైతులకు అవసరమయ్యే ఎరువులను, విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు. తుర్కపల్లి మండలంలో పోడు భూమి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోడు భూముల రైతులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులందరికీ పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటి సీఈఓ శ్రీనివాసరావు, జిలా ్ల వ్యవసాయ అధికారి అనురాధ, ఉద్యావన శాఖ అధికారి అన్నపూర్ణ, మైనింగ్ ఏడి వెంకటరమణ, డిఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, డిఎం గోపికృష్ణ, డిఎస్ఓ పరిమలాదేవి, డిఎంఓ కవిత, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాల సారాంశం ఒక్కటే



*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*
అన్ని మతాల సారాంశం ఒక్కటే అని పేదల పట్ల గౌరవం, ప్రేమ కలిగి ఉండాలని శాసన మండలి సభ్యులు ఎలిమినేటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. భువనగిరి నియోజకవర్గానికి సంబందించి గాస్పెల్ చర్చిలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేద క్రిస్టియన్స్‌లకు గిఫ్ట్ ప్యాకెట్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ మతమైనా పేదల పట్ల గౌవరం, ప్రేమ కలిగి ఉండాలని చెబుతుందన్నారు. దసరా, రంజాన్, క్రిస్మస్ పర్వదినాలను పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వం నిరుపేదల పట్ల గౌరవభావంతో ప్రతీ సంవత్సరం దుస్తువులు అందిస్తుందని దానిలో భాగంగానే గురువారం పంపిణి కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి యాదయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గానికి 1000 చొప్పున జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 2 వేల జతల దుస్తువుల పంపిణి చేసిందని అలాగే నియోజకవర్గానికి 2 లక్షల చొప్పున రెండు నియోజకవర్గాలకు 4 లక్షలతో క్రిస్మస్ పండుగ విందు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారన్నారు. భువనగిరి నియోజకవర్గంలో నాలుగు మండలాలకు గాను భువనగిరి 500, వలిగొండ 250, బీబీనగర్ 150, పోచంపల్లి 100 చొప్పున, ఆలేరు నియోజకవర్గంలో 8 మండలాలకు గాను ఆలేరు 220, యాదగిరిగుట్ట 160, రాజపేట 140, మోటకొండూర్ 130, ఆత్మకూర్ 105, గుండాల 95, బొమ్మలరామారం 80, తుర్కాపల్లి 70 గిఫ్టు ప్యాకట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిఫ్టు ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యు అడిషనల్ కలెక్టర్ భువనగిరి ఆర్డిఓ భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపిపి నరాల నిర్మల, కౌన్సిలర్ నర్మద, క్రిష్టియన్ సంఘాల ప్రతినిధులు జాన్ ప్రసాద్, దినాకర్, ప్రేమ్‌కుమార్, ఫాదర్ ్స, పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి



*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*
భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌ను రాచకొండ కమీషనరేట్ భువనగిరి ఏసిపి సామ వెంకటరెడ్డి గురువారం తనిఖి చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో గల ప్రభుత్వ వాహనాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు భువనగిరి రూరల్ ఎస్సై హెచ్ రాఘవేందర్ గౌడ్ తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో విధుల నిర్వహణ పట్ల పోలీస్ స్టేషన్ నిర్వహణ తీరును ఆయన అభినందించారు. ఈ తనిఖిలో భువనగిరి రూరల్ సిఐ వెంకటయ్య పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజి కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలి

*భువనగిరి టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*



పట్టణంలో పద్మశాలి సంఘం ఆద్వర్యంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు గర్దాస్ బాల య్యను కలిసి పద్మశాలి కులదైవం కొండా లక్ష్మణ్ బాపూజి కాంస్య విగ్రహాని ్న భువనగిరి పట్టణంలో ప్రతిష్టించాలని కోరారు. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో బాపూజి విగ్రహ ప్రతిష్టాపనకు సానుకూలంగా అంగీకరించి, తనవంతు సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. చాలాకాలం తర్వాత పద్మశాలి కులస్తులు ఐక్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఎక్కడా సభ్యత్వంలేని నిరు పేదల, చేనేత పద్మశాలి కార్మికులకు మీటింగ్‌లో చర్చించి వారి సభ్యత్వాలకు సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి,ప్రధాన కార్యదర్శి చిట్టిపోలుశ్రీధర్,కోశాధికారి కుమార్ పాల్గొన్నారు.

## మంచినీటి పైల్‌లైన్ ఏర్పాటు



*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*
స్థానిక 19వ వార్డు శివనగర్‌లో దాదాపు 20 ఏండ్ల నుండి నీటి ఇబ్బందులు పడుతున్న 50 కుటుంబాలకు స్థానిక కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ కృషితో నీటి పైప్‌లైన వేయించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు కైన్సిలర్ లక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కైరంకొండ వెంకటేష్, రమేష్, మంగ, అనిత, కల్పన, హేమలత, యాదయ్య, భారతమ్మ, కృష్ణ, అంకిత, అర్చన, భవాణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు మొండి వైఖరి విడనాడాలి




*భువనగిరి టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*
సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన కూలీ రేట్ల ఒప్పందం జీఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి , సివిల్ సప్లయి హమాలీస్ యూనియన్ జిల్లా గౌవర అధ్యక్షులు ఎండి.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సివిల్ సప్లయిస్ కార్పోరేషం హమాలీ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మెను 2వ రోజు కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులో భువనగిరి ఎంఎల్‌సి పాయింట్ గోడౌన్ ముందు ప్రారంభించారు. అధికారులకు 15 రోజుల క్రితం సమ్మె నోటీసు ఇచ్చినా వారు స్పందించకపోవడంతో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నామని, కార్పోరేషన్ అధికారులు మొండివైఖరి విడనాడి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలన్నారు. హమాలీల రేట్లు పెంచకుండా 11 నెలల నుండి తాత్సారం చేయడం సరైన పద్దతి కాదని అన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గనబోయిన వెంకటేశ్, సామల శోభన్‌బాబు, మామిండ్ల సత్యనారాయణ, చొప్పరి సత్తయ్య, కిష్టయ్య, రాజు, గణేష్, జగన్, జహంగీర్, శ్రీను, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపి వ భగవత్‌ను కలిసిన శ్రీనివాస్‌రెడ్డి

*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*



భువనగిరికి చెందిన ప్రముఖ న్యాయవాధి శ్రీనివాస్‌రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు మొదటి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గురువారం గోరుపల్లి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లో రాచకొండ కమీషనర్ సిపి మహేష్ భగవత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాస్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## బిఎంఎస్ ఘన విజయం



*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*
మండలంలోని వడాయిగూడెం గ్రామంలోగల తిరుమల హెచరీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వెరిఫికేషన్ ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో హెచ్‌ఎంఎస్ యూనియన్‌పై బిఎంఎస్ యూనియన్ మెజారిటీతో ఘనవిజయం సాధించింది. బిఎంఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.రాజారెడ్డి మాట్లాడుతూ ఈ విజయం కార్మికుల విజయంగా భావిస్తూ ఏదైతే కార్మికులకు న్యాయమైన కోరికలు, వారి హక్కులను కార్మికుల పక్షాల ఉండి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఎంఎస్ కార్యదర్శి పి.శ్రీనివాస్‌రెడ్డి, యూనియన్ అడ్వైజర్ సుక్కుల శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి వల్లాల స్వామి, ఉపాధ్యక్షులు ముక్కర్ల పెంటయ్య, చంద శ్రీనివాస్, జి.వెంకటేష్, ఎన్.మంగ, ఎ.మమత, ఎస్.పద్మ, స్వప్న, అనసూయ, లక్ష్మి, రాజు, శ్రీనివాస్, శంకర్, మల్లేశ్, పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా మధుయాష్కీ జన్మదిన వేడుకలు

*చిట్యాల రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, నిజామాబాద్ మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మధుయాష్కీ యువసేన రాష్ట్ర కన్వీనర్ బత్తుల మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను మధుయాష్కీతో కట్ చేయించి పంచిపెట్టారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారబోయిన అంజయ్యగౌడ్, నాయకులు గంగోని బాలరాజు, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన మేడి హరికృష్ణ

*చిట్యాల రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరిలో సేవాగుణం అవసరమని యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామ శివారులోని సాయిబాబా దేవాలయం వద్ద ఉన్న యాచకులకు గురువారం ఆయన సాయి సేవకురాలు శకుంతలతో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలం నేపథ్యంలో రోడ్ల వెంట ఉండే యాచకులు చలిలో ఇబ్బందులు పడుతున్నారని, వారి సేవా గుణంతో యువకులు దుప్పట్లు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిపాటి అరుణ్, ఎల్లాచారి, నరేష్, ఆంజనేయులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## వ్యకాస జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



ఈ నెల 19, 20 తేదీలలో కట్టంగూరు మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 19వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండల ంలోని గుండ్రాంపల్లి గ్రామంలో మహాసభల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై, పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసూ ్త ఉద్యమాలను ఉధృతం చేయడానికి వ్యవసాయ కార్మిక పోరాటాలను ఈ మహాసభలో రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. 19న వ్యవసాయ కార్మికులకు మహాప్రదర్శన అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాసభలకు ఎంపిక కాబడిన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు భీమిడి చంద్రారెడ్డి, కత్తుల యాదయ్య, బుస్సు లింగయ్య, అంబాల యాదయ్య, జోగు భిక్షమయ్య, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల విడుదలు చేయాలి

**బొమ్మగాని వినయ్ గౌడ్**

*సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ జనసమితి విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ విద్యార్థి జనసమిథి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆర్డీఓ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ దాదాపు 3300 కోట్లు నిధులు విడుదల చేయక పోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంటర్, డిగ్రీ పీజీ ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురువుతున్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ మీద ఆధారపడి చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబిసి, మైనారిటీ విద్యార్థులు రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వివిధ కోర్సులను పూర్తి చేసినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి అని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ లు విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి జనసమితి నాయకులు నక్క సాయి, మని మహేందర్, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక పాఠశాల అభివృద్ధి కోసం స్వచ్ఛందంగా విరాళం

**- కెసిటిసిపి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిధులు మంజూరు**

*చింతపల్లి డిసెంబర్ 15 ప్రభాతవార్త*



చింతపల్లి మండల పరిధిలోని తక్కెళ్లపల్లి గ్రామంలో స్థానిక యుపిఎస్ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై స్థానికసర ్పంచ్ ముద్దం సత్తెమ్మ పాఠశాల పూరి ్తగా అస్తవ్యస్థంగా ఉండటంతో ఈ విషయమై ఒక స్వచ ్ఛంద సంస్థ యజమానికి పాఠశాల గురించి తెలపడంతో తక్కెళ్లపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ ్వరరావు సమస్యలపై స్పందించి వెంటనే పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను సమకూరుస్తానని హామీ ఇచా ్చరు. అందులో భాగంగా అమెరి కాలో ఉంటున్న వెంకటేశ్వరరావు కూతురు, కెసిటిసిపి స్వచ ్ఛంద సంస్థ చైర్మన్ గొబ్బూరి శ్రీదేవికి విషయం తెలపడంతో వెంటనే స్పందించి ఆ పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలను సమకూరుస్తానని, రూ.3 లక్షలను పాఠశాలకు కేటాయించింది. గురువారం గొబ్బూరి వెంకట రంగారావు, గొబ్బూరి వెంకటేశ ్వరావులు స ్వచ్ఛందంగా పాఠశాలలో రూ.60 వేలతో బోరు వేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ ్బంది తదితరులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముద్దం సత్తెమ్మ, ఉపసర ్పంచ్ ఏసు శోభా రాణి, మండలవిదా ్య శాఖాధికారి గురవారావు, హెచ్ఎం వెంకటయ్య, శ్రీనివాస్, వార్డుసభ్యులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడం అభినందనీయం

*సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*




పేదలను ఆదుకోవడం అభినందనీయమని లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్ చంద్ర అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం 144వ రోజు ఐఎంఏ అధ్యక్షులు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ బిఎం చంద్రశేఖర్ తండ్రి రాఘవేంద్ర గుప్త జ్ఞాపకార్థం ఆసుపత్రికి వచ్చిన రోగులకు, వారి బంధువులకు అల్పాహార వితరణ చేసి మాట్లాడారు, రోజు రోజుకు ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుందని, పేదలు కనీసం టిఫిన్ చేసే స్థోమత లేని వారికి ఇలాంటి సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుభ అశుభ కార్యక్రమాలకు హంగు అర్భటాలకు వృధా ఖర్చు చేయకుండా పేదల కోసం ఆల్పాహారం సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చంద్రశేఖర్, శ్రీరామ్ కుమార్, పటేల్ నరసింహారెడ్డి, బిక్షం రెడ్డి, రఫీ, ఉప్పల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## షాట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం

*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*

రోడ్డుపై ఫోనిక్స్ లోడుతో వెల్తున్న లారీ షాట్ సర్క్యూట్ కారణంగా అకసా ్మత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో రోడ్డుపై రద్దీ లేకపోవడం వల్ల పెనుప్రమాదం తప్పింది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో గురువారం చోటుచేసుకుంది. దీంతో గుల్బర్గా నుండి చెనై ్న వెళ్తున ్న లారీ భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి శివారులోకి వచ్చే సరికి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో లారీలో ఉన్న లోడ్‌తో పాటు, లారీ కూడా పూర్తిగా దగ్ధమైంది. మంటలను గమణించిన లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యహరించి లారీని ఆపి కిందకు దింపి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు మంటలు ఆర్పారు. లారీ పూర్తిగా దగ్ధం కావడంతో రూ.80 లక్షల నష్టం పరిగిందని బాధితులు ఆవేధన వ్యక్తం చేశారు. పెట్రోల్ లేదా కెమికల్ ట్యాంకర్ అయివుంటే బారీ ప్రమాదమే సంభవించేదని పలువురు పేర్కొన్నారు. లారీ డ్రైవర్ మునెష్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.



## కంప్యూటర్ ఆపరేటర్లకు దరఖాస్తుల ఆహ్వానం

*నల్లగొండ కలెక్టరేట్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లాలో కంటి వెలుగు పథకం కింద డేటా ఎంట్రీ ఆపరేటరర్లు 74 పోస్టులకు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య,ఆరోగ్యశాఖాధికారి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఐదు మాసాల పాటు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయడానికి ఏదైనా డిగ్రీ అర్హత మరియు కంప్యూటర్ డిప్లొమా అర్హత ఉన్నవారు ఈనెల 17వ తేదీన ఉదయం పదిగంటలకు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో డిఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సిందిగా కోరారు.

## 17న పెన్షనర్ల ఆవిర్భావ దినోత్సవం

*నకిరేకల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

నకిరేకల్ పట్టణంలోని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో డిసెంబర్ 17వ తేదీన శనివారం ఉదయం గం. 10:30 32వ పెన్షనర్స్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు పసల మరియాదాసు, కందుల సోమయ్యలు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమావేశానికి ఎస్‌టిఓనకిరేకల్ పరిధి లోని సర్వీసు మరియు ఫ్యామిలీ పెన్షనర్స్ అందరు విధిగా హాజరు కావాలని, తెలుపుతూ, 1952 వ సంవత్సరం లో పుట్టిన తేది ఉండి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పెన్షనర్లను సన్మానించనున్నట్లు వారు వెల్లడించారు.

# పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

*కోదాడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే నేడు ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు అవుతున్నాయని మాజీ సర్పంచ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడిమర్రి సత్తిబాబు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని పాత మండల పరిషత్ కార్యాలయం, ప్రధాన రహదారిపై ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మద్రాస్ పాలకుల నుండి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు ఉక్కు సంకల్పంతో 61 రోజులు ఆమరణ నిరహార దీక్ష చేయడంతో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందన్నారు. చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాలు పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే ప్రత్యేక రాష్ట్రాలు సాధించుకోగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గాధంశెట్టి శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, పందిరి



సత్యనారాయణ, నకిరేకంటి జగన్, చల్లా విజయశేఖర్, లక్ష్మీనరసయ్య, యాదా సుధాకర్, ఇరుకుళ్ల చెన్నకేశవరావు, రవి, బండారు శ్రీను, ఉప్పలవంచు అశోక్, గునుగుంట్ల సాయి, శ్రీను, ఆగీర్ అశోక్, శ్రీరంగం ల క్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీలు కొనసాగించాలి

*నడిగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

ప్రభుత్వం విత్తనాలపై ఎత్తివేసిన సబ్సిడీలను కొనసాగించాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. రైతులు అధిక ధరలు చెల్లించి బయట విత్తనాలు కొనుగోలు చేసుకోవాలంటే ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టి విత్తనాలపై వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీలు ఎత్తివేయడం సమంజసం కాదన్నారు. పథకాలతో పాటు సబ్సిడీలను కూడా కొనసాగించాలన్నారు. రైతులకు వ్యవసాయం భారంగా పరిణమించిన తరుణంలో సబ్సిడీలు ఎత్తివేయడం సరైంది కాదన్నారు.

# టిడిపి బహిరంగ సభను విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



ఈ నెల 21న ఖమ్మంలో నిర్వహించే టిడిపి భారీ బహిరంగ సభను పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్య అతిధులుగా హాజరవుతున్నందున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత ం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు చాపల శ్రీను, పల్లపు నాగేశ్వరరావు, వెంకటనర్స య్య, చంద్రశేఖర్, కొల్లు సత్యనారాయణ, సజ్జా రామ్మోహన్‌రావు, పిట్టల శోభన్‌బాబు, గద్దె మురళి, రేవంత్‌రెడ్డి, సోమపంగు సహదేవ్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఈవెంట్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు

*నడిగూడెం, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



పోలీస్ ఉద్యోగాల నియామకంలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈవెంట్స్ లో మండలానికి చెందిన 23 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 800 మీటర్ల పరుగు పందెం, షాట్‌ఫుట్, లాంగ్ జంప్‌లో మహిళా అభ్యర్థులు నైపుణ్యాలను ప్రదర్శించి అర్హత సాధించి నట్లు శిక్షణ ఇచ్చిన పిఇటి పల్లపు నాగేశ్వరరావు తెలిపారు. రెండు నెలల పాటు స్థానికంగా మహిళా అభ్యర్థులకు ఆయన శిక్షణ ఇచ్చారు. ఆయా ఈవెంట్స్ లో ఏ విధంగా నైపుణ్యాలను ప్రదర్శించాలో నేర్పారు. దీంతో అభ్యర్థులు చక్కటి శిక్షణ పొంది ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల ఈవెంట్స్ లో అర్హత సాధించారు. గురువారం పిఇటి నాగేశ్వర రావును వారు సన్మా నించారు. అర్హత సాధించడ ం పట్ల తమకెంతో ఆనందంగా ఉంద న్నారు. జరగబోయే మెయిన్స్ పరీక్ష మంచిగా రాసి ఉద్యోగాలను సాధించాలని ఈ సందర్భంగా నాగే శ్వరరావు అన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పురుష, మహిళా అభ్యర్థులందరికీ శిక్షణ ఇస్తూ ఎంతగానో శ్రమిం చారు. పోలీస్ ఉద్యోగాలు సాధించా లంటే ఈవెంట్స్ లో నైపు ణ్యాలను ప్రదర్శిస్తేనే అర్హత సాధించే అవకాశం ఉండడంతో ప్రత్యేక దృష్టిసారించి ప్రతిభను చాటేలా ఆయన కృషి చేశారు.

# తెలుగు వారి కోసం పోరాడిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు

*మునగాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా ఎలెక్టు గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితోనే నేడు ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు అవుతున్నాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మద్రాస్ పాలకుల నుండి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కొరకు పొట్టి శ్రీరాములు ఉక్కు సంకల్పంతో 61 రోజులు ఆమరణ నిరహార దీక్ష చేయడంతో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్ యక్షులు కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు కందిబండ సత్యనారాయణ, పివిడి ప్రసాద్, వాసా శ్రీనివాస్, చిల్లంచర్ల ప్రభాకర్, కందిబండ మంగేష్, నల్లపాటి నాగరాజు, చక్క కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

*కోదాడ టౌన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హమాలీల జీవితాలతో చెలగాటమాడుతుందని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు విమరి ్శంచారు. స్థానిక సివిల్ సప్లయ్ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల రిలే నిరహార దీక్షలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జనవరి 1, 2022 నుండి ప్రభుత్వం పెంచిన హమాలీ రేట్ల జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమాలీలు చాలీచాలని రోజు వారీ వేతనాలతో కుటుంబాలను గడుపుతున్నారన్నారు. పెంచిన వేతనాలు అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐతో పాటు జీవిత భీమా సౌకర్యం కల్పించాలని, పని ప్రదేశాలలో కార్మికుల విశ్రాంతి కొరకు చెట్లను నాటాలని,



మరుగుదొడ్లను నిర్మించాలని, పరిశుభ్రమైన వాటర్‌ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె లతీఫ్, కొండలు, గౌరీనాయుడు, సాగర్ల శివరాం, కె. శ్రీనివాస్, తీగల అశోక్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



భారత రాష్ట్ర సమితిలో తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని ఓయు జెఏసి కన్వీనర్ కందుల మధు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్స వ ం సందర్భంగా ఆయన కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ఉద్యమకారులకు పార్టీలో తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు మధు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ మళ్లీ గెలవబోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు మాతంగి నాగయ్య మృతి

*మునగాల, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాడ్వాయి గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు మాతంగి నాగయ్య గత కొద్ది కాలంగా అనారోగ్యంతో భాదపడుతూ గురువారం మృతి చెందారు. ఆయన మృతి విషయాన్ని తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోట రమేష్, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, మట్టిపల్లి సైదులు, నరసింహారావు, సైదా, నందిగామ సైదులు, మాతంగి వెంకన్న, జిల్లేపల్లి శ్రీనివాస్, కొలిశెట్టి నాగయ్యన, మాతంగి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

*చిట్యాల రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్టు కొరకు చేపట్టిన భూసేకరణలో భాగంగా సర్వే నెంబర్ 99, 223లలో భూములు కోల్పో తున్న రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న నష్టపరిహారం సరిపోవడం లేదని భాదిత రైతులు పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణ ంగా రైతులకు డబ్బులు కాకుండా గ్రామ పరిధిలో భూమికి బదులు మరోచోట భూమిని ఇప్పించాలని కోరుతూ గురువారం భాదిత రైతులు ఆర్డీవో జయచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో రైతులు నర్సింహ, మల్లేశం, వెంకటేశం, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి రఘునాధపురం వెంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస పూజలు

*రాజాపేట ,డిసెంబర్ 14 ప్రభాతవార్త*

యాదాద్రి బువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం, కోరికలు తీర్చే, శ్రీదేవి, భూదేవి, సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ఈ నెల 16 తేదీ నుంచి 2023 జనవరి 15 వ తేదీ వరకు ,మాసం రోజులు ,ధనుర్మాస ఉత్సవ పూజలను, అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు ,ఆలయ వైస్ చైర్మన్ ,రాచకొండ స్వామి తెలిపారు. బుధవారం ఆలయ అర్చకులు శ్రీ కృష్ణమాచార్యులు తెలిపిన ప్రకారం, శ్రీ స్వామివారి ఆలయం నందు ధనుర్మాసం సందర్భంగా ఈనెల 16 నుంచి 2023 జనవరి 15 వరకు 30 రోజుల పాటు ధనుర్మాస ఉత్సవములు అతి వైభవముగా నిర్వహించబడును, శ్రీ గోదాదేవి అమ్మవారికి జరుపు పూజలను ఆలయ గర్భాలయంలో అ మ్మవారిని వేంచేపు చేసి, ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు, శ్రీ గోదాదేవి అమ్మవారికి ధనుర్మాస తిరుప్పావై సేవా కాలం పాశుర సమర్పణ నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు శ్రీ స్వామివారి భోగ శ్రీనివాస మూర్తి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం సహస్రనామార్చన విష్ణు సహస్రనామ పారాయణం అర్చనలు ప్రతి గురువారం పద్మావతిదేవి గోదాదేవి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు ప్రతి నెలలో వచ్చే శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం రోజున శ్రీ స్వామివారి మూల విరాట్ కి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా జనవరి 1 వ, తేదీ ఆదివారం ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా విశేష పూజలు, జనవరి 2 వ, తేదీ సోమవారం, ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం ,ప్రత్యేక పూజలు అర్చనలు ,భక్తులకు వేద ఆశీర్వచనాలు, జనవరి 11వ, తేదీ. బుధవారం రోజున తిరుప్పావై విశేష 27వ పాశురం సందర్భంగా ఉదయం 8 గంటలకు కుడారై అమ్మవారికి పంచ ప్రసాదాలతో నివేదన పాశుర సమర్పణ భక్తులకు ప్రసాద వితరణ జనవరి 14 వ, తేదీ శనివారం భోగి రోజున ఉదయం 11 గంటలకు శ్రీ గోదా రంగనాథుల తిరు కళ్యాణ మహోత్సవం కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు ఒక్కొక్క తిరుప్పావై పాశురం విశిష్టత గురించి పాశురంకి సంబంధించిన పూజలు ప్రసాద నివేదనలు చేయడం జరుగుతుందని ఈ ధనుర్మాసం నెల రోజులు ప్రతిరోజు ఉదయం మహిళలు అధిక సంఖ్యలో మంగళ హారతులతో ఆలయానికి వస్తారని మహిళలు తెచ్చిన మంగళహారతులను శ్రీ స్వామివారికి అమ్మవారికి హారతి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు పై పూజా సేవా కార్యక్రమాల్లో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గోదా రంగనాథస్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.





# ఫ్రీజింగ్‌లో ఉపాధిహామీ కూలీల అకౌంట్లు

## రెండు నెలలుగా అందనికూలీ డబ్బుల బకాయిలు

## పోస్టాఫీస్‌ల చుట్టూ కూలీల ప్రదక్షిణలు

*మోతె, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

నిరుపేద కూలీలందరికీ ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించేందుకు భారతీయ కార్మిక చట్టం 2005 సెప్టెంబర్ 7న ప్రారంభించారు. ప్రతివారం కూలీ చేసిన వారికి రోజుకి రూ.257 తగ్గకుండా డబ్బులను చెల్లించాల్సి ఉంటుందని చట్టంలో పొందుపరిచారు. అయితే ఇందుకు భిన్నంగా కూలీలు అకౌంట్లను ఫ్రీజింగ్ పెట్టి 2 నెలలుగా డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు పూట గడువక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం పోస్ట్ ఆఫీస్‌ల చుట్టూ చెప్పులు ఆరిగేలా తిరుగుతున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారతీయ కార్మిక చట్టం ప్రకారం నైపుణ్యతలేని ప్రతీ కూలీకి' పనిచేసే హక్కుకు హామీ' నినాదంతో 100 రోజుల పాటు పని కల్పించాలని స్పష్టంగా పొందుపరిచారు .అయితే కేంద్ర,రాష్ట్రాలు, కూలీల వ్యవహారాన్ని సొతం రాజకీయ కోణంతో చూడడం వల్ల ఉపాధిహామీ కూలీలకు సకాలంలో డబ్బులు అందడం లేదని రాజకీయ పరిశీలకులు, అధికారులు విశ్లేషిస్తున్నారు. మోతె మండలంలో 15464 జాబ్ కార్డులు ఉండగా 10 వేల 113 పని దినాలను కల్పించినట్లు అధికారులు చెప్పారు. అక్టోబర్ రెండో వారం నుండి బకాయిలు ఉన్నట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం దిశగా ప్రబుత్వాలు ఆలోచించి. కూలీలకు వెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని కోరుతున్నారు.




# అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత



*దేవరకొండ, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని తాటి కోల్ వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను గురువారం పట్టుకొని పోలీసులు స్టేషన్కు తరలించి కేసులు నమోదు చేశారు. సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎటువంటి కూపన్లను లేకుండా ఇసుకను దేవరకొండకు తరలిస్తుండగా మార్గమధ్యలో మోడల్ స్కూల్ వద్ద పట్టుకొని సదర్ డాక్టర్లను దేవరకొండ పోలీస్ స్టేషన్ కు తరలించి యాజమాన్యాలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రబుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# మహేంద్ర యువసేన వంగపల్లి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

యాదాద్రి బువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు గ్రేస్ బాల్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిండి మహేందర్ రెడ్డి తెలిపారు. గురువారం వంగపల్లిలో వంగపల్లి యువసేన సభ్యులతో కలిసి సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించిన సందర్భంగా గొంగిడి మహేందర్రెడ్డి మాట్లాడారు ఈనెల 22వ తేదీ నుండి టోర్నమెంట్ ప్రారంభమవుతుందని తెలిపారువిన్నర్ గా నిలిచిన జట్టుకుమొదటి బహుమతి 1, 5 0 ,000/-రెండవ బహుమతి 1,00,000/- నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు వంగపల్లిగ్రౌండ్ స్టేడియంలో టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు ఆసక్తి గలవారు. ఉత్సాహవంతులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వంగపల్లి మహేంద్ర యువసేన నాయకులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

# దళితబంధుతో ఆర్థికంగా ఎదగాలి

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 15 ప్రభాతవార్త :*



రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకంతో లబ్దిదారులు ఆర్థికంగా ఎదగాలని పశు సంవర్ధక శాఖ జిల్లా సంచాలకులు కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని మొరిపిరాలలో లబ్దిదారులకు సంబందించిన గొర్రెలు, కోళ్ల ఫారం యునిట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ ఈడి శ్యాంసుందర్, ఎంపిడిఓ యాదగిరి, మండల పశు వైద్య అధికారి గిరి, సర్పంచ్ సామ తిరుమల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఏ.శేఖర్, లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

*ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 15 ప్రభాతవార్త :*



అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని గురువారం ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పొలిశెట్టి నర్సయ్య, నాయకులు మురారిశెట్టి మల్లేశం, గందె సత్యనారాయణ, తడక హరినాధం, దాచ రమేష్, దారం వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికునికి తీవ్ర గాయాలు

*మోటకొండూర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని వర్టూరు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు ఐతగాని వెంకటేశ్ గౌడ్ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పండి కాలు, చెయ్యి విరిగి తీవ్ర గాయాలతో ఉండడంతో స్థానికులు హుటాహుటిన హైదరాబాద్‌లోని సుప్రజ హాస్పటల్‌కు తరలించారు. ప్ర ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా అ ం ది ంచాలని కల్లుగీత కార్మిక సంఘం రా ష్ట్ర ఉపాధ్యక్షులు గననాని జ య రాములు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆయనతో మండల అధ్యక్షులు బుడిగె బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, వర్టూరు గౌడ సంఘం అద్యక్షులు సుదగాని రాందాస్ తదితరులు ఉన్నారు.

# వంగపల్లి అంజయ్య స్వామికి ఆర్యవైశ్యుల ఘన సన్మానం

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆర్యవైశ్య కులానికి చెందిన వంగపల్లి అంజయ్య స్వామి కిబికే టాలెంట్ ఎంటర్టైన్మెంట్, కన్నతల్లి ఫౌండేషన్ వారు సంయుక్తంగా అందించిన స్వామి వివేకానంద ప్రౌడ్ ఆఫ్ ఐకాన్ అవార్డు ,కెఎఫ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ,భక్తి అవార్డులను అందించడం పట్ల వైశ్య సంఘం నాయకులు బుధవారం సన్మానించి పూల మొక్కతో సత్కరించారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కులంలో జన్మించి అనేక సేవ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న వంగపల్లి అంజయ్య స్వామి అభినందనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు లెక్కలపల్లి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు ఉప్పగల్ల నరసింహులు ఉప్పగల్ల శ్రీనివాసులు, ఉప్పల రమేష్, పంతంగి చంద్రశేఖర్, నంగునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిః ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15ః*

దేవాలయాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహాకారాలను అందిస్తూ కృషి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి అలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులను కేటాయించడంతో గురువారం ఎమ్మెల్యే భగత్ పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. ఈసందర్భంగా అలయంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం అభివృద్ధి పను వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, అలయ చైర్మన్ గాడిద శ్రీకాంత్, కూరాకుల వెంకటేశ్వర్లు, మాలే అరుణ, వెంపటి శంకరయయ, వెంకన్నయాదవ్, ఎన్నమల్ల సత్యం, మట్టపల్లి, వెంకన్న, నీలమ్మకొండల్, ధర్మారెడ్డి, కూరాకుల రామయ్య, బొక్కని విజయ్, మజ్జిగపు వెంకట్‌రాంరెడ్డి, రాములు,





రవీందర్‌రెడ్డి, నరేందర్‌రావు, వద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కట్ట నారాయణరెడ్డి, శ్రీనివాస్, బొమ్మపాల అంజయ్య, చెన్నయ్య, గణపతి బిక్షం, అంజయ్య, శంకర్, నర్సింహా, రామగిరి, మల్లేష్, గడ్డం శంకర్, యాదయ్య, వెంకటయ్య, జానయ్య, చిన్న, వెంకుల్, కట్టెబోయిన శంకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

*సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే భగత్ః* అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన ముచ్చపోతుల యాదయ్యకు సీఏం సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, బూరుగు వెంకటేశ్వర్లు, కొండ రామలింగయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15ః*

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్‌ను అనుముల మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు గురువారం హాలియాలోని అర్‌అండ్‌బి అతిథి గృహంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అయనకు అభినందనలు తెలియజేసి భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, పగడాల నాగరాజుయావ్, కుందూరు రాజేందర్‌రెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి, పిల్లి అంజనేయులు, రంగారెడ్డి, కాకునూరి భరత్‌గౌడ్, బొంగరాల ఏసురాజు, గుర్రం అమరేందర్‌రెడ్డి, సర్దార్, కుందూరు శ్యామ్, గౌస్, సంద్ర వెంకటయ్య, శేఖర్, శ్రీనివాస్, గోపి, వెంకటేశ్వర్లు, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

*కొండేటి మల్లయ్యను కలిసిన కాంగ్రెస్ దళిత నాయకులుః* రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా కొండేటి మల్లయ్య నియామకం



కావడంతో అనుముల మండల కాంగ్రెస్ నాయకులు గురువారం అయనను కలిశారు. ఈసందర్భంగా శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో నకిరేకంటి సైదులుమాదిగ, వూర వెంకటయ్య, సింగారపు నగేష్, గార్లపాటి శేఖర్, కొమ్ము తిరుమలయ్య, జంగాల చంద్రశేఖర్, వెంకట్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# తక్షణమే అమరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలి

*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గం ఇంచార్జిగా అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి అని ప్రకటించడం అవాస్తమని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి చిలుకూరి బాలు అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏరాపటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాటాల్డుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జానారెడ్డి ఉత్తమ్‌రెడ్డిల ప్రమేయం లేకుండా సమన్వయకర్త అని ప్రకటించుకోవడం శోచనీయమన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిసిసి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు కో-అర్డినేటర్‌గా ఇచ్చిన లెటర్ ప్యాడ్ అధారంగా ఇంచార్జి అని చెప్పుకోవడం నాయకుల, కార్యకర్తల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం మీద ఎన్నో ఉద్యమాలు చేస్తూ ప్రజలను కాపాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీని పటిష్టం చేస్తూ గత కొన్నేళ్లుగా కాపాడుకున్నటువంటి పార్టీలో అమరేందర్‌రెడ్డి తీరును తీవ్రంగా ఖండించారు. తక్షణమే అమరేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, క్రికెటర్



జాని, రవినాయక్, గంధం రామకృష్ణ, కొమ్మన నాగలక్ష్మితో పాటు మోయిజ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సిద్దూనాయక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు గౌస్, అబ్దుల్లా, చల్లా వెంకన్నయాదవ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 15 ప్రభాతవార్త*

పాఠశాల స్థాయి నుండి ఉపకార వేతనాలు పొందడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి అన్నారు. గురువారం పాఠశాల అవరణలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పాఠశాల స్థాయిలో ప్రతి ఏడాది 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ కోసం అవగాహన పరీక్షలు నిర్వహించారు. అనంతరం పరీక్ష నిర్వహించే విధానం గురించి విద్యార్థినిలకు వివరించారు. అనంతరం యూత్ ఫర్‌సేవ నల్లగొండ జిల్లా కో-అర్డినేటర్ పరుశురాం అధ్వర్యంలో వారు ప్రశ్నాపత్రాలను విడుదల చేసి నమూనా పరీక్ష జాతీయ స్కాలర్‌షిప్ ఎంపికలో ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులు రజితమ్మ, నాగమణి, గీత, పుష్పలత, అస్మతార, పద్మావతి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# అలయ పునర్‌నిర్మాణానికి విరాళం

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15ః*



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి అలయ పునర్‌నిర్మాణంలో భాగంగా అలయ అభివృద్ధి కోసం అఖల భారత అయ్యప్ప సేవా సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మేడేపల్లి మోహన్‌రావు 1,00,116 రూపాయల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈసందర్భంగా కమిటీ సభ్యుల సమక్షంలో సీఐ అర్కపల్లి అంజనేయులుకు విరాళాన్ని అందజేశార. అనంతరం కమిటీ నిర్వహాకులు అయనను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ యడవల్లి సుదారాణినాగరాజు, సోమయ్య, బుడిగ పర్వతాలు, కుక్కడాల అంజనేయులు, లాయర్ శేఖర్, రాంబాబు, పీటీ యడవల్లి శంకర్, బైరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఏకే పౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 15ః*



హాలియా మున్సిపాలిటీలోని అనాధ యాచకులకు ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ బుధవారం అర్ధరాత్రి దుప్పట్లు, అహార ప్యాకెట్లు, మంచినీటి బాటిల్స్‌లను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చలికాలంలో అనాధలకు ప్రతి ఒక్కరూ తమకు తోసిన విధంగా సహాయ సహాకారాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు, పుర ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు మండల సర్వసభ్య సమావేశం

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల పరిషత్ సమావేశమందిరంలో ఈనెల 17న మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. గురువారం అమె మాటాల్డుతూ మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పని సరిగా హాజరుకావాలన్నారు. అమె వెంట ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్‌లున్నారు.

# నేడు అయ్యప్ప మండల పూజ

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



పట్టణంలోని అశోక్‌నగర్ అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం మహా మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అలయ శాశ్వత చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. గురువారం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అయ్యప్పస్వామి భక్తుల సౌకర్యం ప్రతి ఏడాది అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది ఎమ్మెల్యే భాస్కర్‌రావు చొరతో 49 రోజులు అన్నదానం నిర్వహించినట్లు తెలిపారు. నేటి మండల పూజతో అన్నదానం ముగుస్తుందన్నారు. ఉదయం 6గంటల నుండి ప్రారంభమయ్యే అభిషేకం పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అయన వెంట మాశెట్టి శ్రీనివాస్, బిఎంనాయుడున్నారు.

# కాలేజి విద్యార్థుల హాజరుశాతం పెరగాలి

**భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**

కాలేజి విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రిన్సిపాల్స్‌కు సూచించారు. గురువారం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమై విద్యార్థుల హాజరుశాతం, సెలబస్, పరిరక్షణ, నిర్వహణ తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చూడాలని, హాజరు శాతం తక్కువగా ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, వారి తల్లిదండ్రులకు తెలియబర్చి విద్యార్థులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు పేపర్ చదవడం పట్ల ఆసక్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని పాఠశాలలో నిర వ్రహిస్తున్న బుధవారం బోధన



తరహాలో కాలేజిల్లో కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే అవసరమైన చోట స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు.

# అర్బన్‌కాలనీ రైల్వే గేట్ సమస్యను పరిష్కరించండి

**భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**

అర్బన్ కాలనీ రైల్వే గేట్ సమస్యను రైల్వే జిఎంకి మున్సిపాలిటి ద్వారా ప్రతీపాధనాలు పంపాలని, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డికి వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ ఆద్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అతహార్ మాట్లాడుతూ అర్బన్ కాలనీలో మూడు మున్సిపల్ వార్డులకు సంబందించి 10 వేలకు పైగా జనాబా విస్తరించి ఉందని వారి సమస్యలు తీరాలంటే రైల్వే జిఎంకు మున్సిపాలిటి ద్వారా విన్నపం చేసి గతంలో అర్బన్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద గల అండర్‌బ్రిడ్జిని తిరిగి వాడకంలోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గతంలో రైల్వేకల్వర్ట్ నెం.339 గుండా ప్రజల రాకపోకలు జరిగేవని, కొన్ని కారణాల వల్ల మూసివేయడం జరిగిందని అందులో నుండి అంబులెన్స్, చిన్న వాహనాల రాకపోకలు సాగించే విధంగా రైల్వే జీఎంకు వినతి చేయాలని కమీషనర్‌ను కోరారు. అవసరమైతే డిల్లీకి వెళ్లి శాఖ



మంత్రిని కలిసి ప్రజల బాధ వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి పట్టణ అధ్యక్షులు సాయినివాస్, యూత్ కార్యదర్శి రాఖేష్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పనులను సకాలంలో పూర్తిచేయాలి

**భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**

మన ఊరు మనబడి కింద చేపట్టిన పాఠశాలల పనులను వచ్చే ఫిబ్రవరీ 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ, పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో మండల విద్యాశాఖ ప్రధానోపాద్యాయులు, సెక్టోరియల్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులతో మనఊరు మనబడి కింద మొదటి విడతలో చేపట్టిన 251 పాఠశాలల మరమ్మత్తుల మౌళిక సదుపాయాల పనులపై ఆమె సమీక్షిస్తూ వచ్చే ఫిబ్రవరి 15లోగా పూర్తిచేయాలని సూచించారు. మోడల్ పాఠశాలగా గుర్తించి 34 పాఠశాలలకు సంబందించి 13 పాఠశాలల్లో పనులు పూర్తి కాబడినాయని మిగతా 21 పాఠశాలల్లో నడుస్తున్న పనులను ఈ నెల చివరిలోగా పూర్తిచేసుకోని సిద్దంగా ఉండాలని సూచించారు. పాఠశాలలో రీడింగ్ కార్నర్ ఏర్పాటు చేయాలని సూచించారు. చిన్న చిన్న పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. శిధిలావస్తలో ఉన్న తరగతి గదులను, కట్టడాలను తొలగించాలని, ప్రధానోపాద్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకుని పాఠశాలలో చక్కటి వాతావరణం ఉండేలా ఆహ్లాదకరంగా ఉంచాలని, పంచాయతీరాజ్ ఇంజనీర్ల సహకారంతో పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి

**బీబీనగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**



యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ పిలుపునిచ్చారు. మండలంలోని గూడూరులో గురువారం రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు యూత్ జూడో బూత్ జూడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అని ్న గ్రామాల్లో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దం వాసుదేవరెడ్డి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సోమ శివ, రాంకొండల్, కొలను నిఖిల్‌రెడ్డి, వట్నాల విజయసింహారావు, అరిగె శ్రీధర్‌బాబు, దూడల మదు గౌడ్, ఎం.అప్రోజ్ అలీ, శరత్ గౌడ్, శ్రీధర్, కాసుల సాయి, పంజాల సందీప్, వినీత్‌రెడ్డి, సందీప్ తదితరులు ఉన్నారు.

# యాజమాన్యం మొండివైఖరి వీడాలి

**బీబీనగర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**



ప్రతిష్టా ఇండస్ట్రీ యాజమాన్యం మొండి వైఖరి వీడి బయట ఉన్న 43 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి పేర్కొన్నారు. సిఐటియు ఆద్వర్యంలో గురువారం ప్రతిష్ట యాజమాన్యం దిష్టిబొమ్మ దగ్దం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్, మండల కన్వీనర్, కందాడి దేవేందర్‌రెడ్డి, బండారు శ్రీరాములు, పొట్ట యాదమ్మ, పాశం బాలయ్య, సిల్వేరు కృష్ణస్వామి, నోముల బస్వారెడ్డి, లింగాల బాలయ్య, పొట్ట శోభ, మైసమ్మ, నర్సింహ, లక్ష్మినర్సింహ, నాగరాజు, కూర కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ పంటల వివరాలను నమోదు చేసుకోవాలి

## మిర్యాలగూడ ఏడిఏ నాగమణి



**మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త**

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని రైతులందరూ రబీ సీజన్లో తాము సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయాధికారుల వద్ద నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి నారుమళ్లను ఎఇఓ అజ్మీరా సైదులుతో కలిసి పరిశీలించారు. అనంతరం అమె మాట్లాడుతూ చలి ప్రభావం వలన నారుమళ్లలో సూక్ష్మదాతు పోషకాలైన జింక్, ఐరన్ లోపాలు వస్తాయన్నారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోల్ పిచికారి చేసుకోవాలన్నారు. రైతులందరూ తాము వేసే పంటల వివరాలు పంట పేరు, పంట రకం, నాటిన తేది, నీటి సౌకర్యం వంటి వివరాల వారీగా నమోదు చేసుకోవాలన్నారు. అమె వెంట ఎఇఓ బంటు సైదులులున్నారు.

# నిరుపేదలకు అండగా మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ

**మోత్కూర్, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**



మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో ఇటీవల మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన యడమ లక్ష్మమ్మ కుటుంబానికి మతృదేవోభవ పితృదేవోభవ సంస్థ సభ్యులు గురువారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ నవీన్ మాట్లాడుతూ సేవే లక్ష్యంగా మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ పనిచేస్తుందని, నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయి, నరేందర్, చింటు , నరేందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అండర్‌డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభించిన ఎంపిపి



**వలిగొండ, డిసెంబర్ 15 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సంగెం గ్రామంలో వైస్ ఎంపిపి ఉమా బాల్‌నర్సింహ ఆద్వర్యంలో రూ.4 లక్షల 55 వేల ఎంపిటిసి నిధులతో నిర్మించనున్న అండర్ డ్రైనేజి నిర్మాణ పనులను ఎంపిపి నూతి రమేష్‌రాజ్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, సర్పంచ్ కీసర రాంరెడ్డి, ఉపసర్పంచ్ చింతాకుల వినోదా నాగరాజు, నాయకులు బద్దం సంజీవరెడ్డి, కాసుల కృష్ణ, కాసుల లింగస్వామి, పైళ్ళ సుధాకర్, పబ్బతి వెంకటేశ్, జక్కుల ఎల్లయ్య, వరికుప్పల నర్సింహ, తాడూరి శంకరయ్య, బొడ్డు కృష్ణ, దుబ్బ బుచ్చయ్య, బాతరాజు బాలయ్య, పైళ్ల బజార్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ పట్టణాభివృద్ధికి సహకరిస్తాం

**మోత్కూర్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

పురపాలక సంఘం పరిధిలోని రోడ్డు వెడల్పు కార్యక్రమానికి ఇండ్లు కోల్పోతున్న గృహ యజమానులు మోత్కూర్ పట్టణాభివృద్ధికి సహకరిస్తామని 100 ఫీట్ల రోడ్డుతో నష్టం ఎక్కువగా వాటిల్లుతున్నందున 80 ఫీట్ల రోడ్డుకు కుదించాలని పలువురు గృహ యజమానులు మున్సిపల్ చైర్మన్‌ను కోరారు. మోత్కూర్ మున్సిపాలిటి కార్యాలయంలో రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోతున్న వారితో మరియు అఖిలపక్ష పార్టీల, ప్రతిపక్ష పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి హాజరైన గృహ యజమానులు మరియు అన్ని పార్టీల నాయకులు మోత్కూర్ పట్టణాభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తామని, కానీ 100 ఫీట్ల వెడల్పు కాకుండా 80 ఫీట్ల వెడల్పుకు సహకరించాలని కోరారు. మున్సిపల్ అధికారులు ఇండ్లు కూల్చివేసుకోవాలని ఇచ్చిన నోటీసులు ఇంగ్లీష్‌లో ఉండడంతో మాకు పూర్తిగా అర్థం కానందున తెలుగులో నోటీసులు ఇచ్చి మరో మూడు రోజుల వ్యవధి ఇవ్వాలని గృహ



యజమానులు కోరారు. పాక్షికంగా, సంపూర్ణంగా ఇండ్లు కల్పోతున్నవారికి నష్టపరిహారం ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పురుగుల వెంకన్న, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, గనగాని నర్సింహ, ఎండి.నబి, అఖిలపక్ష నాయకులు, ప్రతిపక్ష నాయకులు,గృహ యజమానులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**గుండాల, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

గీత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర గౌడ విద్యార్థి సంఘం అధ్యక్షులు ముల్కనూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన గుండాల మండలం తుర్కలాషాపురం గ్రామంలో ఇటీవల తాటిచెట్టుపై నుండి పడి గాయపడ్డ పొన్నగాని శ్రీకాంత్ గౌడ్‌కు తెలంగాణ గీత సహకార సంఘం నుండి మంజూరైన రూ.15 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్పోరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశ్ గౌడ్ సారధ్యంలో గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరుగుతుందన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ప్రతీ గీతా కార్మికుడు పోరాడ స్పూర్తితో ముందుకు కదలాలన్నారు. గీతా కార్మికులు ఐఖ్యంగా ఉండి పోరాటాలు చేస్తే సాధించలేనిది లేదన్నారు. బహుజనులు ఐక్యమత్యంగా ఉండి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గీతా కార్మికుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుకు



శ్రీకారం చుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం సభ్యులు బొమ్మగాని రాములు, కమ్మంపాటి లింగయ్య, వెంపటి రాములు, కారుపోతుల లింగలస్వామి, పొన్నగాని నర్సయ్య, బొమ్మగాని రాజు, పొన్నగాని రాజు, పి.సమ్మన్న, పి.వీరస్వామి, పి.యాదయ్య, ఏ.యాదయ్య, పి.నరేష్, పి.సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత గల వస్తువులు అడిగినందుకు ఎలక్ట్రిషన్‌పై దుకాణం యజమానుల దాడి

**దేవరకొండ, డిసెంబర్ 15, (ప్రభాతవార్త)**

ఇంటి ఎలక్ట్రిషన్‌కు సంబంధించిన వస్తువులు నాణ్యత గల వస్తువులు ఇవ్వమని అడిగినందుకు ఎలక్ట్రిషన్‌పై దుకాణం యజమానులు దుకాణంలో పనిచేసే సదరు వ్యక్తులు దాడి చేసిన సంఘటన దేవరకొండ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దేవరకొండ మండలం దుబ్బ తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ వెంకటేష్ ఎలక్ట్రిషన్ గా వృత్తి నిర్వహిస్తున్నాడు. పనిలో భాగంగానే నేరేడు గొమ్ము మండలం గుర్రం తండాలో ఒక ఇంటిలో ఎలక్ట్రిషన్ పనిచేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ ఇంటి యజమాని ఎలక్ట్రిషన్ కు సంబంధించిన వస్తువులు ఎలక్ట్రిషన్ వెంకటేష్ తో రాయించుకొని హింగ్ లాజ్ ఎలక్ట్రిషన్ దుకాణానికి వెళ్లి సామాన్లు తీసుకువచ్చాడు. నేను రాసి ఇచ్చిన విధంగా సామాన్లు లేవని నాణ్యతలేని సామాన్లు ఇచ్చారని అడగగా, ఇంటి యజమాని ఎలక్ట్రిషన్ వెంకటేష్ తో కలిసి దేవరకొండ పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న హింగ్ లాజ్ ఎలక్ట్రిషన్, కేతేశ్వర్ హార్డ్ వేర్ దుకాణానికి వెళ్లారు, నాణ్యత ఉన్న సామాన్లు ఇవ్వమని అడగగా నేను ఇవ్వను ఎక్కువ మాట్లాడుతున్నావని ఇరువురి మధ్య వాగ్వాదం చోటు



చేసుకుంది. దీంతో ఎలక్ట్రిషన్ దుకాణం యజమానులు సదరు వ్యక్తులు వెంకటేష్ పై చేయి చేసుకొని విచక్షణ రహితంగా దాడి చేస్తుండగా చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొని దాడి చేస్తున్న వారిని ఆపి, దుకాణాలను మూసి వేయించారు. బంధువులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వెంకటేష్‌కు వైద్యం అందిస్తున్నారు. ఫిర్యాదు ఇస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## కళాశాలలో అక్రమ నిర్మాణాలు ఆపాలని డిమాండ్

**దేవరకొండ, డిసెంబర్ 15, (ప్రభాతవార్త)**

పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల 2 ఎకరాల ఖాళీ స్థలంలో అక్రమ కట్టడాలు ఆపాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అవుల సంపత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లమల్ల గోపీచంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద కోదాడ జడ్చర్ల జాతీయ రహదారిపై కళాశాల విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబంధించిన మార్కెట్ యార్డ్ కాంప్లెక్స్ ల నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయని, ఈ నిర్మాణం జరిగితే రాబోయే రోజుల్లో విద్యార్థులకు



తీవ్ర నష్టం చేకూరుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యకు సంబంధించిన స్థలంలో ఎలాంటి భవన నిర్మాణాలు జరిగిన ఏబీవీపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలల విద్యార్థులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యాలయాలను వినాశనం చేయవద్దని, మార్కెట్ యార్డ్ నిర్మాణంపై జరుగుతున్న ఆలోచనలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే ఆరాద్య ఫౌండేషన్

**అడ్డగూడూర్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

మండలంలోని మానాయికుంట గ్రామానికి చెందిన బోడ పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబం అని విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారులు, ఆరాద్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్‌రాజ్ పూలమ్మ కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. పూలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమెతో పాటు ఆరాద్య ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసిన విద్యార్థి నాయకులు

**అడ్డగూడూర్, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

డిల్లీలో భారత రాష్ట్ర సమితి జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా విద్యార్థి సమస్యలు సైతం ప్రభుత్వం పరిష్కరించే దిశగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేయాలని బిఆర్ఎస్వి నాయకులు బాలెంల అవినాష్ ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తాను తెలిపిన విషయానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రైస్తవులకు దుస్తువుల పంపిణి

**వలిగొండ, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రభుత్వం అందజేసిన కానుకలను మండలంలోని క్రిస్టియన్ సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి నూతి రమేష్ 25 మందికి దుస్తువుల పంపిణీ చేసి మాట్లాడుతూ యేసుప్రభు మార్గాన్ని అందరూ ఆచరించాలని, యేసు ప్రభూ చూపిన దయా, కరుణ, శాంతి మార్గాలను జీవితంలో ప్రతీ వ్యక్తి ఆచరించి ముక్తి మార్గం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల్‌నర్సింహ, సర్పంచ్ బొల్ల లలిత శ్రీనివాస్, ఎంపిటిసిలు కందారపు యశోధ కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, మండల రైతు కన్వీనర్ పనుమటి మమత నరేందర్‌రెడ్డి, తహశీల్దార్ గణేష్ నాయక్, చర్చి ఫాదర్స్ పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులను తక్షణమే జమచేయాలి

**గుండాల, డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

రైతుబంధు నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిశ్చంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధులు జమకు నోచుకోకపోవడంతో వ్యవసాయ రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని ఏకకాలంలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ తరహాలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలను సరఫరా చేయాలన్నారు. వ్యవసాయ రంగానికి ఉపాధి హామి పథకాన్ని అనుసందానం చేసి చనిపోయిన రైతులకు బీమా సహాయం చెక్కులను సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు

## ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ



**ఆత్మకూర్(ఎం), డిసెంబర్ 15 (ప్రభాతవార్త) :**

మండల కేంద్రంలో గురువారం ఘనంగా అయ్యప్ప మహాపడిపూజను అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీ రమణగురుస్వామి ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి మహాపడి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున పాల్గొని అయ్యప్ప పూజలో పాల్గొన్నారు. భజనలు, కీర్తనలతో అయ్యప్ప భక్తులు భక్తితో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

## నేడు స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రాక

*మోతె, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామంలోని శ్రీ రామ ఫంక్షన్ హాల్ లో జరుగు సెమీ క్రిస్టమస్ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ ఒక ప్రకటన తెలియజేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు ,గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని అనుబంధ సంఘ సభ్యులు ,నాయకులు ,కార్యకర్తలు అందరూ సకాలంలో హాజరై కార్యక్రమము విజయవంతం చేయాలని కోరారు.

## వంగపల్లి అంజయ్య స్వామిని హర్యానా ప్రభుత్వం గుర్తించడం సంతోషకరం

*యాదగిరిగుట్ట ,డిసెంబర్ 15 ప్రభాతవార్త*

మూడు దశాబ్దాలకు పైగా సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిరంతరం కొనసాగుతున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామిని హర్యానా ప్రభుత్వం గుర్తించి అవార్డులతో సత్కరించడం సంతోషకరమని బిజెపి యాదాద్రి బువనగిరి జిల్లా సీనియర్ నాయకులు రచ్చ శ్రీనివాసులు అన్నారు. గురువారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన వంగపల్లి అంజయ్య స్వామిని సన్మానించి అభినందించిన సందర్భంగా మాట్లాడారు. మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించి ఆధ్యాత్మికంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు వంగపల్లి అంజయ్య స్వామి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని రచ్చ శ్రీనివాసులు కోరారు.

## హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం



*రాజపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

రాజపేట మండలం నమిల ఉన్నత పాఠశాలలో గురువారం ఆర్‌బిఎస్‌కె ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బోడ ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎం అనిత, ఫార్మసిస్ట్ రుద్ర సంగీత, ఉపాధ్యాయులు భారతి, బుగ్గారెడ్డి, హసీనుద్దీన్, మల్లేశం తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ భర్త అంత్యక్రియలో పాల్గొన్న ప్రభుత్వ విప్



*రాజపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

రాజాపేట మండలం పాముకుంట గ్రామ సర్పంచి చిందం నరసమ్మ భర్త పోచయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థివ దేహం పైన పూలమాలవేసి నివాళులు అర్పించారు. తన భర్త ఆకస్మిక మరణంతో సర్పంచ్ నరసమ్మ తీవ్రంగా రోధిస్తుండడంతో ప్రభుత్వ విప్ ఓదార్చారు. అంతిమయాత్రలో ప్రభుత్వ విప్ తో పాటు గ్రామమంతా కదలి వచ్చింది. శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, రజక సంఘం రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేశ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్ తదితరులున్నారు.

## రఘునాథపురం మండలం కోసం కొనసాగుతున్న దీక్ష

*రాజాపేట, డిసెంబర్ 15 ప్రభాతవార్త*



రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదలచేయలని కోరుతు 128 వ రోజు గురువారం చుట్టుఉన్నగ్రామప్రజాల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లో చిన్నగౌరయిపల్లి ఉపసర్పంచ్ గంజిపాండు కలకుంట్లకొమురయ్య చల్లురుచిన్నపోచయ్య యస్.కె.హుసేన్ పులినవీన్ ఎలాగందులశ్రీనివాస్ ఎదునూరిప్రబాకర్ బండరిరాజు లెల్లపాటినర్సి రెడ్డి కటకం నాగేష్ శ్యామలభాస్కర్ కటకంగణేష్ సిసశ్రీపతిగౌడ్ పాముసత్తయ్య మరబోయినసోమయ్య కలకుంట్లరమచంద్రం తుంగబలరాజు యస్.కె.హుసేన్ కుందనపల్లి రాజు కొన్నెపోషయ్య నవీన్ రెడ్డి ఆడెపుశ్రీశేలం రసమల్ల శ్రీశేలం ఇమ్మడిశ్రీనువస్ మండల ఏర్పాటే లక్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి సేవలో మానవ హక్కుల కమిషన్ సభ్యులు

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం మానవ హక్కుల కమిషన్ సభ్యులు ఆనందరావు కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దివ్య విమాన రాజగోపురమునకు బంగారు తాపడం నిమిత్తం రూ 50,202/-నగదు రూపేణా మరియు రూ 1,00,116/- లను చెక్కు రూపేణా విరాళముగా అందజేసినారు.

## యాదగిరిగుట్టలో పటేల్‌కు ఘన నివాళి

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కళ్ళెం శ్రీనువాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళ్ళెం శ్రీనువాస్ గౌడ్ మాట్లాడుతు. దేశ ఐక్యతే అసలైన స్వతంత్రమని నమ్మిన గొప్ప దేశ భక్తుడు. తన సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ఐక్యంగా నిలిపిన ధీరశాలి.అని మాట్లాడారు, అలాగే ఐదువ విడుతా ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభకు (కరీంనగరకు )యాదగిరిగుట్ట నుండి యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కళ్ళెం శ్రీనువాస్ గౌడ్ జెండా ఊపి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుంటిపల్లి సత్యం, జిల్లా కోశాధికారి కాదురి అచ్చయ్య, కోలా వెంకటేష్ గౌడ్, కిషన్ నాయక్, సుబ్బురు వీరస్వామి, గవ్వల శ్రీశైలం, మనోహర్, భరత్, జంగయ్య, మీసా కలమ్మ, లోడె నవీన్ గౌడ్ చరణ్, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు ఈ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు**

*అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*



విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాల అధిరోహించాలని సూర్యాపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా గురువారం సూర్యాపేట మండల పరిధిలోని బాలెం ల గ్రామంలో జాజిరెడ్డిగూడెం మండల సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ సొంత ఖర్చులతో పాఠశాల లైబ్రరీకి 25వేల రూపాయల స్టడీ మెటీరియల్ ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు దావుల వీరప్రసాద్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గుండ గాని సోమేష్ గౌడ్ , దేవస్థాన కమిటీ ఛైర్మన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, అర్వపల్లి సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, పర్సాయపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాపా వెంకటేశ్వర రావు, ఉప సర్పంచ్ పులి చెర్ల ప్రభాకర్, స్కూల్ ప్రిన్సిపాల్ శమంతకమని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

## సివిల్ సప్లై కార్మికుల జీతాల జీవోను తక్షణమే విడుదల చేయాలి



*రెండవ రోజుకు చేరిన హమాలీ కార్మికుల సమ్మె*

తుంగతుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త సివిల్ సప్లై కార్మికుల జీతాల పెంపు జీవోను తక్షణమే విడుదల చేసి హమాలీలకు గౌరవ వేతనం ఇవ్వాలని సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొంకూరి శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. సివిల్ సప్లై లో పనిచేసే హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బొంకూరు శ్యాంసుందర్ మాట్లాడుతూ., గతంలో జరిగిన ఒప్పందం మేరకు రెండు సంవత్సరాలకు ఒక సారి హామీల రెట్లను పెంచడంలో పౌరసరఫరాల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పెంచాల్సిన రేట్లు పెంచి ఐదు ఆరు నెలలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇచ్చిన హామీలు, ఒప్పందాలను అమలు చేసేవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమ్మెలో సివిల్ సప్లై నాయకులు మల్లెపాక లక్ష్మయ్య, ఎర్ర రమేష్, మల్లెపాక ఎల్లయ్య, ఇరుగు వెంకన్న, పాల్గొన్నారు.

## మానవసేవయే మాధవసేవ

*నాగారం, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మానవసేవయే మాధవ సేవ అని హిందీ టీచర్ జి ఆనంద్ భాస్కర్ అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి మదర్ తెరిసా అనాధాశ్రమంలో తన తండ్రి కీర్తిశేషులు గరుడాచలం జ్ఞాపకార్థంగా అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు సేవ చేయడంలో లభించే సంతృప్తి మరి ఏ పనిలో లభించదని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శ్రీదేవి పద్మావతి హరికృష్ణ సాయి తేజ సాయి చిన్మయి గీత చక్రపాణి ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగుల నూతన భవనం ప్రారంభించిన సంకినేని బ్రదర్స్

*తుంగతుర్తి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల కోరిక మేరకు 25 లక్షల వ్యయంతో నిర్మించిన రిటైర్డ్ ఉద్యోగుల భవనాన్ని ప్రారంభించడం మా కుటుంబానికి చాలా సంతోషంగా ఉందని సంకినేని బ్రదర్స్ కృష్ణారావు వెంకటేశ్వరరావులు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని 25 లక్షల వ్యయంతో కీర్తిశేషులు సంకినేని కమలమ్మ రామారావు ల జ్ఞాపకార్థం ,నిర్మించిన నూతన రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘ భవనాన్ని ప్రారంభించారు ఈ మేరకు విశ్రాంతి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్ ఆధ్వర్యంలో సభ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ సుమారు 150 మంది రిటైర్డ్ ఉద్యోగస్తుల మందరం కలిసి, భవన నిర్మాణం కోసం స్థలాన్ని కొన్నామని , బిల్డింగ్ నిర్మాణం కోసం సాయం చేయవలసిందిగా సంకినేని కుటుంబాన్ని కోరగా, వారు తక్షణమే మా అమ్మానాన్న పేరు మీదుగా భవనాన్ని ఏర్పాటు చేస్తామని తెలియపరచి, అనతి కాలంలోనే2 5 లక్షల వ్యయంతో, అన్ని హంగులతో వారే స్వయంగా ,నూతన భవన నిర్మాణాన్ని చేపట్టి ఇవ్వడం జరిగిందని తెలిపారు.



అనంతరం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ కాంట్రాక్టర్ సంకినేని కృష్ణారావు, వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యేక రూములు, గేటులు, విద్యార్థులకు కావలసిన బెంచీలు కుర్చీలు కంప్యూటర్లు లక్షల రూపాయల వ్యయంతో, ఉచితముగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏది ఏమైనా పుట్టిన గ్రామంలో గురువుల కోరిక మేరకు తాము, నూతన బిల్డింగును అందజేయడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు జీవితంలో సమాజ సేవలో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రాపోలు విశ్వాస్ రెడ్డి, గుంటకండ్ల దామోదర్ రెడ్డి, సీతారాం, సుదర్శన్ రెడ్డి, రాంబాబు, రవీందర్ రెడ్డి ఒరుగంటి సత్యనారాయణ ఒరుగంటి అంతయ్య మేనేని సంపత్ రావు శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి గౌడ్, దాసు ,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను విజయవంతం చేయండి

*పెన్‌పహాడ్ డిసెంబర్ 15 ప్రభాతవార్త:*

ఈ నెల 29న ఖమ్మంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం దూపాడు, భక్తాలపురం,లింగాల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులకు వేతనాలు పెరగడం లేదు వ్యవసాయ కార్మికులు కూలీ రేట్లు పెంపుకు అనేక ఉద్యమాలు చేసినప్పటికీ కనీస వేతనాలు అమలు జరపటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం లేదని పోడు రైతులకు హక్కుపత్రాలు అమలు జరపాలని ఈ దశలో వ్యవసాయ కార్మికులు జీవన పరిస్థితులు మెరుగుపడేలా ప్రతి వ్యవసాయ కార్మికులకు మూడు ఎకరాల భూమి రైతు సమస్యల పరిష్కారానికై వ్యవసాయ కార్మిక సంఘం అనేకమైన పోరాటాలు చేసినప్పటికీ నేటికీ అమలుపరచటంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు వ్యవసాయ కూలీలకు కనీస వేతనం రోజుకు 700 రూపాయలు కూలి ఇవ్వాలని అదే మాదిరిగా పని దగ్గర ప్రమాదాలకు గురైన వారికి వైద్య ఖర్చులు డబ్బులు ఇవ్వాలని ప్రతి వ్యవసాయ కార్మికునికి దళిత బంధువు, గిరిజన బంధువు ఇవ్వాలని ఇంటి



స్థలం, ఇల్లు లేని కుటుంబాలకి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు కొండమీది రాములు .నెమ్మాది అడివయ్య , రణపంగఅశోక్, తురక వెంకటేశం, చింతమల్ల మట్టయ్య, గుంజ సుమీల, అంజయ్య,నర్మల, రాధా, ప్రేమ్ కుమార్, మాధవి, లక్ష్మి, బిక్షం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాళీ బస్తాలకు నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు



*పెన్‌పహాడ్ డిసెంబర్ 15, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ధూపహాడ్ (జల్మ్ లకుంటా తండా)ఐకెపి కేంద్రంలో కాళీ ఉన్న కొత్త సంచుల రెండు బెల్లకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా సుమారుగా 1000 కాలి సంచులు దగ్ధమైయ్యాయి ఈ సంఘటనపై ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు వివోఏ దూత శ్రీనివాస్,అధ్యక్షురాలు ఎరకలి వనజ పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు పోలీసులు ఎంక్వయిరీ చేస్తున్నట్లు పూర్తి సమాచారం బయటపడవలసిన అవసరం ఉన్నదని రైతు సోదరులు కోరుతున్నారు ఈ విషయంపై అధికారులకు ఏపీఎం అజయ్ నాయక్, స్థానిక ఎమ్మార్వో శేషగిరిరావుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఐకేపీ కేంద్రం నిర్వహిస్తున్న స్థలం గతంలో గంట గోపాల్ రెడ్డి పాఠశాలను నిర్మానించి ప్రభుత్వానికి అప్పుజెప్పడం జరిగిందనీ స్థానికులు తెలిపారు జరిగిన విషయంపై పూర్తి విచారణ చేయాలని ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని గురించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకున్నారు.

# దూపాడులో అయ్యప్పలకు అన్నదానం



*పెన్ పహాడ్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఐదవ సారి మాలాధారణ చేసిన గ్రామానికి చెందిన గోపగాని సాయిలు ఇంటి ఆవరణలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం చాలా అదృష్ట ఫలమని అన్ని దానముల కన్నా అన్నదానం మహా దానమని అన్నారు కార్యక్రమం కంటే ముందుగా వేద పండితులు ఆమంచి ఉపేంద్ర శర్మ, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి కి, ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో 35వసారి మాలాధారణ చేసిన గురుస్వామి రామినేని వీరయ్య, బట్టిపల్లి నాగయ్య, ధారావతు భీమ్లా, దాచేపల్లి సుధాకర్, కరుణాకర్, రణపంగా రంజిత్, బట్టిపల్లి రమణ, స్వాములు, కుటుంబ సభ్యులు గోపగాని బాలయ్య నరసమ్మ, సైదమ్మ, సునీత, లిఖిత, మనీషా, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వారిని దర్శించుకున్న కేరళ ఐజీ

*యాదగిరిగుట్ట , డిసెంబర్ 15, ప్రభాతవార్త*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం కేరళ రాష్ట్ర ఐజి విక్రమ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ అధికారులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగుచేసుకోవాలి



ఉద్యాన శాఖ అధికారి స్రవంతి

అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త నీటి వసతి ఉన్న రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ పామ్ పంటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి ప్రాంతీయ ఉద్యాన అధికారి వి. స్రవంతి కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురం, అడివవేముల గ్రామాలలో నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పంటను సాగు చేసినట్లయితే అధిక ఆదాయం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని చెప్పారు. ప్రభుత్వపరంగా ఆయిల్ పామ్ పంటలు సాగు చేసే రైతులకు అన్ని విధాలుగా రాయితీలు అందించడం జరుగుతుందని అన్నారు. ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఈ పంటలు సాగు చేసి అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యం రాజు, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నేచురోపతి వైద్యుల సంఘం అధ్యక్షుడిగా మణిరత్నం

*అర్వపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర నేచురోపతి వైద్యుల సంఘం అధ్యక్షుడుగా అర్వపల్లి గ్రామానికి చెందిన డా.చినపాక మణిరత్నం ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మా టా ్లడుతూనేచురోపతి వైద్యుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానన్నారు. అరవపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చిన్నపాక యాదగిరి కుమారుడు ప్రస్తుతం సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో పల్లె దవాఖాన



లో వైద్య సేవలు అందిస్తున్నారు. ఉపాధ్యక్షుడుగా డా. నాగార్జున, ప్రధాన కార్యదర్శిగా డా.భాను తే జ ,కోశాధికారిగా డా.సింధూర ఎన్నికయ్యారు. నేచురపతి విద్యార్థులు సంఘం అధ్యక్షుడిగా సూర్యాపేటకు చెందిన బూస అనుదీప్ ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన గౌరవ సలహాదారులు డాక్టర్ రాజీవ్ ఆనంద్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ లీ చంద్ర లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మృతదేహం లభ్యం

*నూతనకల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని యడవల్లి ఆవాస ప్రాంతం ఆయన గుండ్ల సింగారంలో బుధవారం ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందిన భయ్యా దేవయ్య(47) మృతదేహం గురువారం పోలీసుల గజ ఈతగాల్ల సహకారంతో బయటికి తీశారు స్థానిక ఎస్సై వై .ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం యడవెల్లి గ్రామానికి చెందిన భయ్యా దేవయ్య, గుండ్లసింగారం గ్రామానికి చెందిన కట్ట మల్లారెడ్డి దగ్గర పాలేరుగా పనిచేస్తూ వ్యవసాయ బావి వద్దకు కట్ట మల్లారెడ్డి, కొంత మందితో కలిసి వెళ్లిన దేవయ్య బావిలోకి దిగి బావిలో గల మోటారును వైరుకు కట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడని తెలిపారు.తెలిపారు.

# సర్పంచ్‌లపై ఉప సర్పంచ్‌ల పెత్తనం

### చెక్కులపై సంతకాల కోసం ఉప సర్పంచుల చుట్టూ ప్రదర్శనలు
### చెక్కులపై సంతకాలు చేస్తే మాకేంటి...? అంటూ ఉప సర్పంచ్ ప్రశ్న..?
### బిల్లులు రాక అప్పులు ఊబిలో గ్రామ సర్పంచ్‌లు




**ముదిగొండ,డిసెంబర్ 15, ప్రభాతవార్త :**
మండలంలోని గ్రామ సర్పంచ్‌ల పరిస్థితులు రోజురోజుకీ అధ్వానంగా మారుతుంది. ఒకవైపు చేసిన పనులకు బిల్లులు రాక మరోవైపు చేసినటువంటి పనికి ఎప్పటికో బిల్లు వచ్చిన చెక్కులపై సంతకం పెట్టడానికి ఉప సర్పంచ్‌ల చుట్టూ తిరగలేక సర్పంచులు ఎవ్వరికి చెప్పాలో తెలియక మనోవేదనకు గురౌతున్నారు. తెలంగాణలో 2019 జనవరిలో గ్రామ పంచాయితీ సర్పంచుల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, స్వాతంత్రులు ఎన్నికలలో విజయం సాధించి గ్రామ పంచాయితీలకు ఎంతో కొంత సేవ చేయాలని ఆశతో గెలిచిన సర్పంచులకు తెలంగాణ సర్కారు షాక్ ఇచ్చింది. గ్రామ పంచాయితీకి వచ్చే నిధులు పంచాయితీకి ఉపయోగించాలంటే ఆ నిధులు తీయడానికి వార్డు మెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్‌గా ఉన్న వ్యక్తికి కూడా చెక్ ఫవర్ ప్రకటించింది. దీనితో ఒక్కసారిగా ఎన్నికలలో సర్పంచులుగా గెలిచినవారు కొంత ఆందోళన చెందారు. అయినా గాని గ్రామాభివృద్ధికి పంచాయితీ పాలకవర్గం సమిష్టిగా కృషి చేసి గ్రామ అభివృద్ధికి పంచాయితీ పాలకవర్గం సమిష్టిగా కృషి చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుదామని ప్రమాణం చేశారు. ప్రమాణం చేశారు. కానీ ఇప్పుడు ప్రభుత్వానికి చెందిన ఏ పని చేసిన ముందు పెట్టుబడి పెట్టి తర్వాత సంబందించిన ఇంజనీరుతో ఎంబిల రూపంలో పనిని చూపించి అధికారులకు ఎంబిలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రభుత్వం నుండి నిధులు మంజూరైనప్పుడు గ్రామ పంచాయితీ నుండి తీసుకోవడానికి చెక్కుపై సర్పంచ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఉప సర్పంచ్ సంతకం చేయాల్సి ఉంటుంది. ఇలాంటి అప్పుడే సర్పంచులకు అసలు తిప్పలు మొదలౌతున్నాయని సర్పంచ్ కార్యదర్శి చెక్కుపై సంతకం చేసిన తర్వాత ఉప సర్పంచ్ సంతకం కోసం నెలలు తరబడి తిరగాల్సిన పరిస్థితి ఉంటుందని గట్టిగా అడిగితే నేను సంతకం పడితే నాకేంటీ...? అని ప్రశ్నింస్తున్నారని సర్పంచులు వాపోతున్నారు. తెలంగాణ ప్రభ/త్వం వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం, క్రీడా ప్రాంగణం, రైతు వేదికలు, వీటన్నింటినికి సర్పంచులు వడ్డీలకు తెచ్చి పెట్టుబడులు పెట్టి పనులను పూర్తి చేసి అదికారులకు నివేదిక సమర్పించగా ప్రభుత్వం నుండి ఆ నిధులు సంత్సరానికో సంవత్సరంన్నరకో నిధులు వచ్చినప్పటికీ అవి తీయాలంటే ఉప సర్పంచ్‌ల చేతివాటం ఎక్కువ అవుతుందని, అప్పులు తెచ్చి పనిచేసిన తృప్తి కూడా ఉండటం లేదని వాపోతున్నారు. ఇది ఇలానే ఉంటే రాబోయే రోజులలో సర్పంచులుగా పోటీ చేయడం కంటే వార్డు నెంబర్‌గా గెలిచి ఉప సర్పంచ్‌గా ఉండడమే మేలని సర్పంచులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే ఏ పని చేయ్యకపోయినా...? ఉన్నతాధికారులు సర్పంచులనే ప్రశ్నిస్తున్నారు. వారిని సస్పెండ్ చేస్తామంటూ బెదిరిస్తున్నారు. కానీ సర్పంచ్‌తో సమానంగా చెక్ పవర్ ఇచ్చిన ఉప సర్పంచ్ మాత్రం హాయిగా పంచాయితీ గురించి ఏమీ పట్టనట్టుగా ఉంటూ బిల్లు వచ్చేసరికి నాకంటే అంటూ సర్పంచులపై చేస్తున్నారు. నేను చెక్కు మీద సంతకం పెట్టకపోతే నీకు నిధులు రావు.... నాకెంతో కొంత ఇస్తేనే చెక్కుపై సంతకం పెడతా అని సర్పంచుల్ని బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టారని సర్పంచులు వపోతున్నారు. గ్రామాభివృద్ధికి తోడ్పడుతామని ప్రమాణం చేసి ఇప్పుడు మాత్రం అభివృద్ధిని అడ్డుకుంటున్నారని సర్పంచులు వాపోయారు.

## ముగింపు సభకు వెళ్లిన రాజపేట నాయకులు

**రాజపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త**



కరీంనగర్ లో గురువారం జరిగిన ప్రజా సంగ్రామ యాత్రకు రాజపేట నుండి పలువురు బిజెపి నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి వెళ్లిన వారిలో రాజపేట పాల సొసైటీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు, మాజీ సర్పంచి బిళ్ళకుదురు బాలయ్య దిద్ది సత్యనారాయణ, లువురు నాయకులు ఉన్నారు.

## హస్పిటల్ సమస్యల పై ధర్నా

**నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, హస్పిటల్‌లో తగినంత మంది డాక్టర్‌లను, ఇతర వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గురువారం నేలకొండపల్లిలోని పిఎస్సార్ సెంటర్ నందు గల ప్రధాన రహదారి పై బైటాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. హస్పిటల్‌లో ఎనిమిది మంది డాక్టర్‌లు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారని, మిగతా డాక్టర్‌లను, వైద్య సిబ్బందిని నియమించాలని వారు నినాదాలు చేసారు. హస్పిటల్ సమస్యలను పరిష్కరించకపోతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు మాగం సైదులు, రాయపూడి శ్రీనివాసరావు, మామిడి కృష్ణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, గండు జానయ్య, చిట్లా సైదారెడ్డి, భూక్య రవి, చింతపల్లి మట్టయ్య, దేవరపల్లి భాస్కరరెడ్డి, బాజా శ్రీను, యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, కుక్కల నరేష్, బాలాజీ, వీరబాబు, సతీష్, సాయినవీన్, తాతా అఖిల్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, ప్రభాతవార్త:**
ఈ నెల 18వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా మహసభలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా నాయకుడు కొల్లి హరీష్‌బాబు పిలుపు నిచ్చారు. టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా మహసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నేలకొండపల్లి నందు

ఆసంఘం పాలేరు డివిజన్ ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొల్లి హరీష్‌బాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడే యూనియన్ ఒక్క టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) మాత్రమేనని ఆయన చెప్పారు. రూ.200 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమనిధిని ఏర్పాటు చేసారని ఆయన చెప్పారు. ప్రమాదవశాత్తు చనిపోయిన జర్నలిస్టు



కుటుంబానికి రూ.లక్ష ఆర్ధిక సహాయంతో పాటు కుటుంబానికి ఫెన్షన్ ఇస్తుందని ఆయన చెప్పారు. ఈ జిల్లా మహసభకు రాష్ట రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎంపిలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్ధసారధి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డితో పాటు జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారని ఆయన చెప్పారు. ఈ మహసభకు పాలేరు డివిజన్ నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలి వెళ్ళి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఎన్‌డి కర్ణ, ప్రధాన కార్యదర్శి నంద్యాల ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వనం అచ్యుతరామారావు, ప్రధాన కార్యదర్శి తాతా హనుమంతరావు, సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వీరస్వామి, నాగరాజు, హనుమంతరెడ్డి, ఎన్‌వి రమణ, ఎల్లుట్ల సైదులు, గురుమూర్తి, రాము, చిర్రా ముక్కంటి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, శివాజీ పాల్గొన్నారు.

## వ్య.కా.మహాసభలను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**



ఈ నెల 20వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట 3వ మహసభలను విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మందడపు మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లిలోని సుందరయ్య చౌక్ నందు మహసభల కరపత్రాలను, పోస్టర్‌లను వ్యవసాయ కార్మికులతో కల్సి ఆయన విడుదల చేసారు. అనంతరం, మండల వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మందడపు మురళీకృష్ణ మాట్లాడుతూ మహసభల ప్రారంభం రోజున లక్ష మందితో మహప్రదర్శన, రెండు లక్షల మందితో బహిరంగసభ జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ మహసభలలో ప్రధానంగా చిన్న,సన్నకారు రైతులు, వలస కార్మికులు, కౌలు రైతుల సమస్యలు, వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితుల మెరుగు కోసం, రైతు సమస్యల పరిష్కరం కోసం చర్చించి భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మున్నంగి లక్ష్మీ, కూచిపూడి శ్రీదేవి, ఉమా, వెంకటనర్సమ్మ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

# తెలంగాణలో కాషాయ జెండాను ఎగరనివ్వం

### సీపీఎం రాష్టకార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :**
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీ పార్టీని ఓడించేందుకు ముందుకి వచ్చే అన్ని శక్తులతో కలిసి ముందుకు వెళ్తామని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన గురువారం సీపీఎం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న తమ్మినేని మాట్లాడుతూ.... మత విద్వేశాలను రెచ్చగొడుతున్న కాషాయ జెండాను తెలంగాణ



రాష్ట్రంలో ఎగరనివ్వమన్నారు. భారతీయ రాష్ట్ర సమితి కూడా బీజేపీకి వ్యతిరేకంగా పోరాడిన బీఆర్ఎస్‌తో కూడా కలిసి పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమున్న తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద బీజేపీని ప్రజలు కచ్చితంగా వ్యతిరేకిస్తారని మునుగోడు ఉప ఎన్నికల్లో నిరూపించబడిందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోను అలాంటి ఫలితాలే వస్తాయని ఆశాబావం వ్యక్తం చేశారు. పొత్తు ఉన్నా లేకున్నా పాలేరు నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థి పోటీ చేస్తాడని కార్యకర్తలు అందరూ సిద్దంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలు గ్రామాల్లోని వివిధ రాజకీయ పార్టీల నుంచి 98కుటుంబాలు తమ్మినేని వీరభద్రం సమక్షంలో సీపీఎం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, షేక్ బషీరుద్దీన్, అంగిరేకుల నర్సయ్య, నాగేశ్వరరావు, పద్మనాభల సుధాకర్, రమేష్, వెంకట్రావు, చల్లా వెంకటేశ్వర్లు, పప్పుల ఉపేందర్, రవి, రమణ, నాగభూషణం, వీరస్వామి, ఆనందరావు పాల్గొన్నారు.

## లాల్యతండా పంచాయతీలో రికార్డుల తనిఖీ

**కామేపల్లి:** కామేపల్లి మండలం లాల్యతండా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఈజీఎస్‌కు సంబంధించిన ఏడు రకాల రిజిస్టర్లను పర్యవేక్షించారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడ మైదానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ధారావత్ చరణ్, పంచాయితీ, ఈజీఎస్ సిబ్బంది, కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మూసి ప్రభుత్వ భూముల అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

**.....నూనె వెంకటస్వామి**

*కేతేపల్లి,15డిసెంబర్,ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలంలోని బొప్పారంలోని 217సర్వేనెంబర్ లోని 8 ఎకరాల మూసి నీటిపారుదల శాఖకు చెందిన భూమిని గత 15ఏళ్లుగా ధళిత భూనిర్వాసిత రైతులు సేధ్యం చేస్తున్నారని,అట్టి భూమిని కాజేయాలని చూస్తున్నవారిపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు.ఈ మేరకు గురువారం సూర్యాపేటలోని ఐబి సీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,ఎస్ఈ నాగేశ్వర్‌రావు, ఈఈ బద్రునాయక్ ,డిఈఈ చంద్రశేఖర్‌లకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా నూనె వెంకటస్వామి మాట్లాడుతూ గత 15ఏళ్లుగా ధళిత భూనిర్వాసిత రైతులు సేధ్యం చేస్తున్న ఈ భూములపై కన్నేసిన కొందరు దొంగపట్టాలు సృష్టించి దళిత పేద రైతులను



భయభ్రాంతులకు గురిచేసి ఆక్రమించాలని చూస్తున్నా ్నరని అన్నారు. వెంటనే వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# నివేదికలను త్వరగా పంపాలి

**..... ఆర్డివో**

*చిట్యాల,15డిసెంబర్, ప్రభాతవార్త:*



కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ధరఖాస్తుల పరిశీలన త్వరగాపూర్తి చేసి నివేదిక పంపాలని ఆర్డివో సంబందిత అధికారులకు సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం స్టాఫ్,విఆర్ఏలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుడుతూ కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ ధరఖాస్తుల ఎంక్వైరీ త్వరగా పూర్తిచేసి నివేదిక పంపాలని అన్నారు. ఈ పథకంలో మద్యవర్తుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా లబ్ది దారులకు చెక్కులు అందించాలని సూచించారు. మండలంలోని ప్రభుత్వ భూములలో ప్రకృతివనాలు, క్రీడా ప్రాంగణాలకు అనుకూలమైన స్థలాలను 15రోజులలో కేటాయించాలని అన్నారు. ధరణి సమస్యలపై తక్షణమే నివేదికలు పంపి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, విఆర్ఏలు పాల్గొన్నారు.

# అభివృద్ధికి తగినట్లు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను మూడు రకాలుగా విభజించాలి**

**ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి ప్రతి ఒక్కరు సహకరించాలి**

*సూర్యాపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ సూర్యాపేట, పట్టణాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని అందుకు అనుగుణంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని సూర్యాపేట పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. ప్రత్యేక పారిశుధ్ద్య వారోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు గురువారం పట్టణంలోని 32,43,48,40 వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణం లోని అన్ని వార్డుల్లో ఈరోజు వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గృహ యజమానులు తప్పని సరిగా తడి-పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ ట్రాక్టర్లకు, ఆటోలకు అందివ్వాలన్నారు. వొంటి ఇంట్లో నుండి వెలుబడే చెత్త తడిచెత్త అని ,ఇతర చెత్త పొడి చెత్త అన్నారు. హానికర మెయిన చెత్త అనగా సిరంజులు,న్యాప్కిన్ లు,బల్బులను సపరేట్ గా చేసి అందివ్వాలని




ప్రజలకు అవగాహన కల్పించారు. గృహ యజమానులు తప్పని సరిగా హోమ్ కంపోస్ట్ తయారు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల ను నిర్మూలించుటలో భాగంగా ఇంటి నుండి బయటకు వెళ్లే టప్పుడు విధిగా క్లాత్ సంచి, మాంసాహారం లకు టిఫిన్ డబ్బ, పాలు పెరుగు కొరకు బాటిల్స్ తీసుకొని వెళ్లాలన్నారు. వారో త్సవములు జరుగు వార్డులో ప్రతిరోజు పదిమంది చొప్పున పారిశుధ్య సిబ్బందిని ఎంగేజ్ కు తీసుకొని వార్డులను పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను మూడు రకాలుగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందించి పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. ఈ 15 రోజులు సహకరించిన గౌరవ కౌన్సిలర్లకు పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ వార్డ్ కౌన్సిలర్స్ జహీర్ పాష, నామ మారుణ, వెలుగు వెంకన్న, తహెర్ పాష, మున్సిపల్ కమిషనర్ బైరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల రమేష్, బొమ్మిడి అశోక్, మహిళ నాయకురాలు కరుణశ్రీ, దండు రేణుక, వార్డ్ అధికారులు,జవాన్లు, వార్డ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, ఆర్ పి లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేయాలి : సిపిఐ

*చౌటుప్పల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*




పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేసేంత వరకు కార్మికులు చేపట్టిన ఆందోళనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య అన్నారు. పెంచిన కూలీ రేట్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హామాలీ యూనియన్ ఆధ్వర్యంలో హామాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె గురువారం నాటికి రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాతడుతూ గత రెండేళ్ల క్రితం కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పెంచిన రేట్లను అమలు చేయడం లేదన్నారు. దీంతో హామాలీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, టంగుటూరి రాములు, ఎస్ఎ.రహమాన్, దాసరి యాదయ్య, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, అబ్బాస్, మహేష్, ఈశ్వర్, ఇరిగి సంజీవ, యాదయ్య, స్వామి, లింగస్వామి తదితరులున్నారు.

# దళిత బంధు పథకంతో లబ్దిదారులు ఆర్ధికంగా ఎదగాలి

*మునుగోడు, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంతో లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్ధికంగా ఎదగాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని జమస్తాన్‌పెల్లి గ్రామంలో ప్రభుత్వం 39 యూనిట్లు మంజూరు చేసి లబ్దిదారులకు డైనీ ఫామ్, ఫౌల్ట్రీ రూపంలో అందించిన యూనిట్లను ఆయన పరిశీలించారు. మంజూరు అయిన దళిత బంధు యూనిట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ది పొందిన ద్వారా పొందుతున్న లాభాలను ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. లబ్దిదారుడికి దళిత బంధు పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని, తద్వారా తాను తన కుటుంబం మంచి లాభాలను ఆర్జిసు_న్నామని చెప్పారు. దళిత బంధు యూనిట్లతో ఆర్ధికంగా ఎదిగామని, గ్రామంలో విడుదలైన యూనిట్లను అందరూ సద్వినియోగపర్చుకుంటూ



ఆర్ధికంగా అభివృద్ధి చెందాలని, భవిష్యత్‌లో మంచి లాభాలు ఆర్జించి వ్యాపారం ముందుకు తీసుకుపోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య, కార్యదర్శి సరిత, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నేలపట్లలో 'దివీస్' ఉచిత మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

చౌటుప్పల్ ప్రాంత ప్రజలకుత దివీస్ యాజమాన్యం అందిస్తున్న ఉచిత మెగా వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నేలపట్ల సర్పంచు తౌట వేణుగోపాల్ అన్నారు. నేలపట్ల గ్రామంలో దివీస్ యాజమాన్యం, తంగడపల్లి పిహెచ్‌సి సమన్వయంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాడు అభినందనీయమన్నారు. గ్రామ ప్రజల పక్షాన యాజమాన్యంకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో డా॥అశ్విన్, డా॥శ్రీవానిల వైద్యుల బృందం వైద్య పరీక్షలు చేసి ఉచితంగా సమకూర్చిన మందులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తడక పారిజాత మోహన్, పంచాయతీ కార్యదర్శి, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, హెచ్ఇఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులున్నారు.




# పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలి

*భువనగిరి, డిసెంబర్ 15 ప్రభాతవార్త :*

పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ బాగస్వాములు కావాలని గ్లాస్ ఫ్యాక్టరీ మేనేజర్ గోవింద్ రాయ్ సూచించారు. మండలంలోని గౌస్‌నగర్ గ్రామ రైతు వేధికలో అనాజిపురం, తుక్కాపురం, గౌస్‌నగర్ గ్రామాల రైతులతో చెట్ల పెంపకం వాటి ప్రాముఖ్యతపై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పలు పండ్ల మొక్కలను, ఆయా గ్రామాల రైతులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, రైతులు, గ్లాస్ ఫ్యాక్టరీ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.